www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 95 బుధవారం, ఆగస్టు 19, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



## వెంకయ్యనాయుడిని ఆదర్శంగా తీసుకోండి

**● సామాన్యుడిగా వచ్చి..అసామాన్యుడిగా ఎదిగారు**

**● కార్యకర్తలకు బిజెపి అధ్యక్షుడు నబీన్ హితోక్తి**

**విశాఖపట్నం,ఆగస్టు 18 :** కార్యకర్త నుంచి జాతీయ నాయకుడిగా ఎదిగిన భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు పోరాటాల స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని బీజేపీ శ్రేణులకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ స్పష్టం చేశారు. మంగళవారం విశాఖపట్నంలో పార్టీ శ్రేణులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ చీఫ్ నితిన్ నబిన్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే బీజేపీ మిగతా2లో...

# ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాటం

**● సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప యోధుడు ● హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై విగ్రహావిష్కరణ ● 2029లో మళ్లీ కాంగ్రెస్‌కే అధికారం ఖాయం ● బిఆర్‌ఎస్‌లా సొంతవాళ్లకు పదవులు ఇవ్వలేదు ● ఉద్యమకారులను గుర్తించి ఆదుకుంటున్నాం ● విగ్రహావిష్కరణ సభలో సిఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,ఆగస్టు 18 :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం అద్భుతం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. అమరవీరుల స్తూపానికి ఉన్న ప్రాధాన్యతే పాపన్న విగ్రహానికి ఉండాలని స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. మిగతా2లో...

## బిఆర్ఎస్‌తో పోలిస్తే రెండింతలుగా భూ ఆక్రమణలు

**22ఎ నిషేధిత జాబితా పేరుతో దోపిడీకి స్కెచ్**

**రేవంత్ సర్కార్ తీరుపై మండిపడ్డ ఎంపి ఈటెల రాజేందర్**



**హైదరాబాద్,ఆగస్టు 18 :** గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన భూ అక్రమాల కంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భూ దోపిడీ రెండింతలు పెరిగిందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. మిగతా2లో...

# నిషేధిత జాబితా భూ సమస్యలు పరిష్కారం

**- ప్రక్రియను వేగవంతం చేస్తున్నాం**
**- 24 గంటల్లోనే 34 రిజిస్ట్రేషన్లు పూర్తి తప్పును సరిదిద్దుకుంటున్నాం**
**- మీడియాతో మంత్రి పొంగులేటి వివరణ**


2లో


2లో

## ఎల్‌నినో వేళ ప్రతి నీటి చుక్కకూ లెక్క ఉండాలి

**● తాగునీటికే తొలి ప్రాధాన్యం... పంటలకూ భరోసా కల్పించాలి ● అందుబాటులో ఉన్న నిల్వల ఆధారంగానే నిర్ణయాలు ● కృష్ణా బేసిన్‌లో 76.63 శాతం.. గోదావరి బేసిన్‌లో 68.1 శాతం నిల్వలు ● నాగార్జునసాగర్‌లో 164 టీఎంసీల నీరు.. ఇంకా 47 శాతం వరద జలాలకు అవకాశం ● సింగూరు మరమ్మతులకు అత్యధిక ప్రాధాన్యం ● అంతర్రాష్ట్ర జల వివాదాలపై పటిష్ట వాదనకు సమగ్ర కార్యాచరణ ● నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

# పెట్టుబడిదారులకు స్వర్గధామం తెలంగాణ

**క్లీన్ ఎనర్జీ మ్యానుఫాక్చరింగ్ హబ్‌గా రాష్ట్రం**

**పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు, శాస్త్రవేత్తలకు ఆహ్వానం**

**2035 నాటికి 26,000 మెగావాట్ల సోలార్, 8,000 మెగావాట్ల విద్యుత్ లక్ష్యం**

**హైటెక్స్‌లో 'ఇండియా ఎనర్జీ సమ్మిట్ ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి**



**హైదరాబాద్,ఆగస్టు 18:** తెలంగాణ రాష్ట్రం అన్ని రకాల పెట్టుబడి దారులను ప్రోత్సహించే స్వర్గధామమని, క్లీన్ ఎనర్జీ రంగానికి నిలయంగా రాష్టాన్ని తీర్చిది ద్దడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. హైదరాబాద్‌లోని హైటెక్స్, నోవాటెల్ లో రెండు రోజుల పాటు జరగనున్న 'ఇండియా ఎనర్జీ సమ్మిట్ / ఎక్స్ పో 2026'ను మంగళ వారం ఆయన ప్రారంభించారు. ఈ సమ్మిట్ కు విచ్చేసిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు మరియు సాంకేతిక నిపుణులను ఉద్దేశించి డిప్యూటీ సీఎం ప్రసంగించారు. పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు, శాస్త్రవేత్తలు, సీఈఓలు... మీ అందరినీ ఆహ్వానిస్తున్నాను, రండి. తెలంగాణ అన్ని రకాల పెట్టుబడి దారులను ప్రోత్సహించే రాష్ట్రం, ఇది పెట్టుబడిదారులకు ఒక స్వర్గధామం. మన సమృద్ధిని పంచుకోవ డానికి మరియు కలిసి ఎదగడానికి మిమ్మల్ని పూర్ణహృదయంతో ఆహ్వానించడానికి ఈ రాష్ట్రం సిద్ధంగా ఉంది' అని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఇంధన రంగంలో మార్పు అనేది కేవలం విద్యుత్ ఉత్పత్తి మూలాన్ని మార్చడం మాత్రమే కాదని, అది సమగ్ర ఆర్థిక వ్యవస్థ నిర్మాణాన్నే మార్చే మిగతా2లో...



## బిజెపి జేబుసంస్థగా కేంద్ర ఎన్నికల సంఘం

**ఇష్టం వచ్చినట్లుగా ఓట్లు తొలగించడం అన్యాయం**

**22శాతం ఓట్ల తొలగింపు దుర్మార్గపు చర్య**

**తెలంగాణలో సర్ ప్రక్రియను పొడిగించాలి**

**పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ డిమాండ్**

**హైదరాబాద్,ఆగస్టు 18 :** 2014లో కొలువుదీరిన నాటి నుంచి రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ కూడా బీజేపీకి అనుబంధ సంస్థగా మారిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీ తరహాలో ఎన్నికల సంఘాన్ని కూడా తనకు అనుకూలంగా మార్చుకుందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.తెలంగాణలో ఎస్ఐఆర్‌కు ఇంకా సమయం ఇవ్వాలని ఈసీని డిమాండ్ చేశారు. అర్హులైన అందరికీ ఓటు హక్కు కల్పించాలని ఈసీని మిగతా2లో...

## 22ఏ నిషేధిత జాబితాను వెంటనే ఎత్తేయాలి

**● మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాజీనామా చేయాలి**

**● పనిచేయని టోల్ ఫ్రీ నెంబర్ : ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు**



**ఉప్పల్,ఆగస్టు 18 :** భూము లు, ఆస్తులను 22ఏ నిషేధిత జాబితా నుంచి వెంటనే తొలగించాలని బీఆర్ఎస్ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ప్రజలను ఇబ్బం దులకు గురిచేస్తున్న రెవెన్యూమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి వాజపేయినగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఆవరణలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో హరీశ్‌రావు మాట్లాడారు. మల్కాజిగిరిలో 60 ఏండ్ల నివాసిత ఇండ్లను కూడా 22ఏ నిషేధిత జాబితాలో చేర్చి ప్రజలను ఆందోళనకు గురిచేయడం సమంజసం కాదన్నారు. న్యాయబద్ధంగా, కష్టార్జితంతో సంపాదించిన భూములు నిషేధిత జాబితాలో ఉంటే ఫోన్ చేయాలంటూ ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ ఇచ్చిందని, అయితే ఆ టోల్ ఫ్రీ నెంబర్ పనిచేయడం లేదని చెప్పారు. నిషేధిత జాబితాను వెంటనే తొలగించకపోతే రాష్ట్ర ప్రభుత్వాన్ని స్తంభింపజేసేలా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లాలో 7,500 జీవోల ద్వారా మినహాయింపు పొందిన భూములు, మేడ్చల్‌లో మిగతా2లో...

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక




# వెంకయ్యనాయుడిని ఆదర్శంగా తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

అతి పెద్ద పార్టీగా ఉందని అన్నారు. దేశాన్ని మరింత శక్తిమంతంగా చేయడానికి సంకల్పం తీసుకోవాలని ప్రతి కార్యకర్తకు సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశంలో మంచి పాలన అందుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమికి మంచి విజయాన్ని అందించిన ప్రజలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి ఫలాలను అందించడానికి కూటమి ఏర్పాటైందని వివరించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు జరుగుతున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌పై ప్రధాన మోదీ ప్రత్యేక దృష్టి పెట్టారని గుర్తు చేశారు. తమ కలలను సాకారం చేసే పార్టీని ప్రజలు గుర్తిస్తున్నారని పేర్కొన్నారు. అనేక ప్రాజెక్టులు ద్వారా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి డబల్ ఇంజిన్ సర్కార్ పని చేస్తుందని అన్నారు. దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. విపక్షం కాంగ్రెస్ పార్టీ అసాంఘిక శక్తులను ప్రోత్సహిస్తుందని మండిపడ్డారు. దీనిని తిప్పి కొట్టాలని బీజేపీ శ్రేణులకు సూచించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతారహిత్యంగా ప్రధాని మోదీపై వ్యాఖ్యలు చేస్తున్నారని గుర్తు చేశారు. వాటిని ఖండించాలని పార్టీ శ్రేణులకు బీజేపీ చీఫ్ స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యల్లో నిరాశ కనపడుతోందని వ్యాఖ్యానించారు. విపక్షం వాడే భాష.. దేశాన్ని అస్థిర పరిచేలా ఉందన్నారు. దేశం ముందుకెళ్తుంటే సహించలేక పోతున్నారని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతల వైఖరిని ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. ప్రస్తుత రాజకీయాల్లో విపక్షాలు, పార్ట్ టైం నాయకుల్లా తయారయ్యారని వ్యంగ్యంగా అన్నారు. యువతను ప్రభుత్వం మీద రాళ్లు విసిరేందుకు వాడితే.. మనం దేశ నిర్మాణానికి వాడుతున్నామని చెప్పారు. దేశంలోని యువతతో మమైకం కావాలని ఈ సందర్భంగా పార్టీ కేడర్‌కు సూచించారు. బీజేపీ జాతీయ వాదంతో ముందుకెళ్లాల్సి ఉందన్నారు. అన్ని వర్గాల వద్దకు వెళ్లి పార్టీని ముందుకు తీసుకెళ్లి.. బలోపేతం చేయ్యాలని పార్టీ శ్రేణులను ఆయన దిశానిర్దేశర చేశారు. వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రాప్రదేశ్ దిశగా పనిచేయాలని శ్రేణులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏపీలో ఈ ఏడాదిలో జరిగిన అభివృద్ధిపై పుస్తకాన్ని జాతీయ బీజేపీ చీఫ్ నితిన్ నబిన్ ఆవిష్కరించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ నుంచి బీజేపీ జాతీయ కమిటీలో పదవులు పొందిన దగ్గుబాటి పురందేశ్వరి, విష్ణువర్ధన్ రెడ్డిని ఈ సందర్భంగా నితిన్ నబిన్ సన్మానించారు.

# ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప యోధుడని కొనియాడారు. అమరవీరుల స్థూపానికి ఎంత ప్రాధాన్యం ఉంటుందో పాపన్న విగ్రహానికి కూడా అంతే ప్రాధాన్యం ఉండాలని అన్నారు. బీసీ నేతల విజ్ఞప్తి మేరకు నెక్లెస్ రోడ్డుపై పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. చరిత్రను చెప్పుకోవడంలో మనం వెనుకబడ్డా మని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అక్రమ సంపాదనతో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు. 2029లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని సీఎం రేవంత్ జోస్యం చెప్పారు. తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. డీలిమిటేషన్ జరిగితే 117 సీట్లతో అధికారంలోకి వస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. కేసీఆర్ సీఎం అయితే.. ఆయన కుమారుడు వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యారని గుర్తు చేశారు. కానీ రేవంత్ ముఖ్యమంత్రి అయితే.. మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ చీఫ్ అయ్యారని.. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సీతక్క, వాకిటి శ్రీహరి మంత్రులయ్యారని సోదాహరణంగా వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఉద్యమకారులకు కీలక పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. శ్రీకాంతచారి తల్లి శంకరమ్మ, చాకలి ఐలమ్మ మనవరాలికి పదవులిచ్చామని పేర్కొన్నారు. అయితే కేసీఆర్ మాత్రం ఎర్రబెల్లి, వినోద్‌రావుకు పదవులిచ్చారని వ్యంగ్యంగా అన్నారు. కేసీఆర్ సీఎం అయితే.. వారి కుటుంబ సభ్యులకు ఫామ్‌హౌజ్‌లు వచ్చాయని ఎద్దేవా చేశారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు ఇందిరమ్మ ఇళ్లు వస్తున్నాయని వివరించారు. దిశ బాగుంటుందని కేసీఆర్ కొత్త సచివాలయం కట్టుకున్నారని తెలిపారు. కానీ కేసీఆర్ దిశ, దశ బాగా లేదు.. అందుకే తాను, భట్టి సచివాలయంలో ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. బీసీల లెక్కలు తేల్చిన తొలి ప్రభుత్వం మాదేనని అన్నారు. కేసీఆర్ చేసిన రూ.8 లక్షల కోట్ల అప్పు తెలంగాణ పాలిట ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. వడ్డీలు కట్టగా మిగిలిన డబ్బుతోనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. గీత కార్మికుల వృత్తిని కాపాడే బాధ్యత తమ ప్రభుత్వానిదేనని రేవంత్‌రెడ్డి తెలిపారు. అర్హత ఉన్న గీత కార్మికులకు పెన్షన్లు అందించేలా ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. ఇరిగేషన్ కాల్వలపై ఈత, తాటి చెట్లను పెంచే చర్యలు చేపడతామని వెల్లడించారు. అలాగే గౌడ సామాజికవర్గం సహకారంతో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి పనిచేస్తున్నామని, తమ కాంబినేషన్‌లో 2029లోనూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ పాలనలో తెలంగాణ బహుజనుల తెలంగాణగా మారుతుందని సీఎం అన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. సర్వాయి పాపన్న ఆలోచనలకు అనుగుణంగా పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, సన్నబియ్యం వంటి కార్యక్రమాలను ప్రస్తావించారు. గత పదేళ్ల పాలనపై సీఎం తీవ్ర విమర్శలు చేశారు. గత పాలకులు కులవృత్తులు చేసుకోవాలని చెప్పారని, తమ ప్రభుత్వం మాత్రం సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. 'కేసీఆర్‌ది ఫ్యామిలీ జస్టిస్ అయితే.. మాది సోషల్ జస్టిస్' అని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 117 సీట్లు వస్తాయని రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజలదేనని, మరోసారి పాత పాలనకు వెళ్లకుండా ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం కుటుంబంలా పనిచేస్తోందని, ఏ సమస్య ఉన్నా చర్చించి పరిష్కరించు కునే విధానాన్ని అనుసరిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, కాంగ్రెస్ నాయకులతో పాటు బీసీ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నిషేధిత జాబితా భూ సమస్యలు పరిష్కారం

**హైదరాబాద్,ఆగస్టు 18 :** 22ఏ నిషేధిత భూముల జాబితాలోకి పొరపాటున చేరిన ప్రైవేట్ భూముల సమస్యను పరిష్కరించే పక్రియను వేగవంతం చేశామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 24 గంటల్లోనే మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 30, రంగారెడ్డి జిల్లాలో 4.. మొత్తం 34 రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయని వెల్లడించారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నిజమైన ప్రైవేట్ ఆస్తులకు పూర్తి రక్షణ కల్పిస్తామని స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మంత్రి.. 22ఏ జాబితా విషయంలో జరిగిన పొరపాట్లను ప్రభుత్వం గుర్తించిందని చెప్పారు. హైకోర్టు ఆదేశాల మేరకు నిషేధిత భూముల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో క్షేత్రస్థాయిలో కొన్ని తప్పులు జరిగాయని, వాటిని సరిదిద్దే పక్రియను ప్రభుత్వం వేగంగా చేపట్టిందని వివరించారు. ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయడం లేదని పొంగులేటి అన్నారు. పొరపాటు జరిగితే దాన్ని అంగీకరించడం తో పాటు.. దాని వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిష్కరించడం కూడా ప్రభుత్వ బాధ్యతేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల హయాంలో వివిధ జీవోలు, మెమోల ద్వారా క్రమబద్ధీకరించిన కొన్ని ప్రైవేట్ భూములు, హైకోర్టు, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అనుమతులు పొందిన స్థలాలు కూడా సాంకేతిక కారణాలతో 22ఏ జాబితాలోకి చేరినట్లు తెలిపారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిన వెంటనే చర్యలు ప్రారంభించామని, అర్హత ఉన్న భూముల రిజిస్ట్రేషన్ల పక్రియను పునరుద్ధరించామని మంత్రి వెల్లడించారు. 22ఏ భూములకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పొంగులేటి తెలిపారు. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీతో పాటు ఇతర ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాబోయే 15 రోజుల పాటు ఈ కమిటీ ప్రతిరోజూ దరఖాస్తులను పరిశీలించనుందని, అర్హత ఉన్న నిజమైన ప్రైవేట్ ఆస్తులను వీలైనంత త్వరగా 22ఏ జాబితా నుంచి తొలగించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు. పేదల హక్కులు, ఆస్తులకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పిస్తుందని పొంగులేటి స్పష్టం చేశారు.

చట్టబద్ధంగా ఉన్న పేదల భూమిలో ఒక్క అంగుళాన్ని కూడా ప్రభుత్వం తీసుకోదని అన్నారు. ఇది పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వమని పేర్కొన్నారు. 22ఏ సమస్యను రాజకీయంగా ఉపయోగించుకోవద్దని మంత్రి కోరారు. ప్రజల్లో అనవసరమైన ఆందోళన సృష్టించేలా ఆరోపణలు, ప్రచారం చేయడం సరికాదన్నారు. 'మేం జరిగిన తప్పును అంగీకరించి సరిదిద్దుతున్నాం. ప్రజలను ఇబ్బందుల్లో వదిలేయడం మా ప్రభుత్వ విధానం కాదు' అని స్పష్టం చేశారు. అధికారులపై బాధ్యత నెట్టేసి ప్రభుత్వం చేతులు దులుపుకోదని, సమస్యకు పరిష్కారం చూపించడమే తమ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ప్రజల ఆస్తులు, హక్కులకు ఎలాంటి నష్టం జరగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

# పెట్టుబడిదారులకు స్వర్గధామం తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

విప్లవాత్మక పక్రియ అని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణను కేవలం స్వచ్ఛమైన ఇంధనాన్ని వినియోగించే రాష్ట్రంగా మాత్రమే కాకుండా, ప్రపంచ క్లీన్ ఎనర్జీ రంగానికి అవసరమైన సాంకేతికతలను తయారు చేసే ప్రధాన కేంద్రంగా నిలపాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో వేగంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తట్టుకుంటూనే, పర్యావరణ పరిరక్షణను సాధించేలా ప్రణాళికలు రూపొందించామని డిప్యూటీ సీఎం వివరించారు. ఇందులో భాగంగా 2030 నాటికి 20,000 మెగావాట్లు, 2035 నాటికి 26,000 మెగావాట్లకు పైగా సోలార్ విద్యుత్ సామర్థ్యాన్ని పెంచనున్నట్లు తెలిపారు. అలాగే పునరుత్పాదక ఇంధనానికి అత్యంత కీలకమైన 'విద్యుత్ నిల్వ' సామర్థ్యాన్ని కూడా భారీగా విస్తరిస్తున్నామని చెప్పారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా 2030 నాటికి 3,800 మెగావాట్లు, 2035 నాటికి 8,000 మెగావాట్ల నిల్వ వ్యవస్థను అందుబాటులోకి తెస్తామన్నారు. హైదరాబాద్‌లోని ఐటీ, ఎఐ నైపుణ్యాలను ఉపయోగించి భవిష్యత్తు విద్యుత్ గ్రిడ్‌ను డిజిటల్ నెట్‌వర్క్‌గా మారుస్తున్నామని ఆయన పేర్కొన్నారు. 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో ఏర్పాటు చేయబోయే ఎఐ డేటా సెంటర్ కోసం ప్రత్యేకంగా 100 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్లాంట్‌ను అనుసంధానిస్తున్నట్లు వెల్లడించారు. వీటితో పాటు 2030 నాటికి ఏటా 4 లక్షల టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, 2035 నాటికి 12,000 ఇ÷ఎ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. సోలార్, విండ్, బ్యాటరీ ఉత్పత్తులను ఇక్కడే తయారు చేసే కంపెనీలకు మూలధన సాయం, రీయింబర్స్‌మెంట్, విద్యుత్ సుంకం మినహాయింపులతో పాటు వేగవంతమైన అనుమతులు ఇస్తున్నామని వివరించారు. ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వామ్యంతోనే ఈ ఇంధన విప్లవం సాధ్యమవుతుందని, తెలంగాణతో కలిసి నడవాలని పారిశ్రామికవేత్తలకు డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం ఏర్పాటుచేసిన వివిధ స్టాల్స్ ను ఆయన సందర్శించారు. డిప్యూటీ సీఎం వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్ తదితరులు ఉన్నారు.

# వందేమాతరమంటే కాంగ్రెస్‌కు భయం: బండి



**హైదరాబాద్,ఆగస్టు 18 :** కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, ఖర్గే తీరుపై ప్రతి భారతీయుడు ఆశ్చర్యానికి లోనవుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. స్వాతంత్య్ర వేడుకల్లో వందేమాతరం ఆలపించకుండా అడ్డుకోవడం దురదృష్టకరమన్నారు. వందేమాతరం ఆలపించడాన్ని చూసి ఒకప్పుడు బ్రిటీష్ వాళ్లు భయపడ్డారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ భయపడుతోందని ఎద్దేవా చేశారు. బ్రిటీష్ వాళ్లకు, కాంగ్రెస్ నాయకులకు మధ్య తేడా కనిపించడం లేదన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్, ఎంఐఎం మాత్రమే వందేమాతరాన్ని వ్యతిరేకిస్తున్నాయని.. ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు.

# 22ఏ నిషేధిత జాబితాను వెంటనే ఎత్తేయాలి

(మొదటి పేజీ తరువాయి)

6 వేలకుపైగా భూములతో పాటు హెచ్ఎండీఏ, హుడా భూములను కూడా నిషేధిత జాబితాలో చేర్చారని ఆరోపించారు. ఎలాంటి దరఖాస్తులూ తీసుకోకుండా, ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత మంత్రిని వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మంత్రి చేసిన తప్పులపై ముఖ్యమంత్రి చర్యలు తీసుకోకపోతే ఇద్దరూ కలిసి కుట్రపూరితంగా భూదందాకు పాల్పడ్డారనే అనుమానాలు ప్రజల్లో మరింత బలపడతాయన్నారు. ఈ అంశంపై అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. తెలంగాణ భవన్‌లోని జనతా గ్యారేజీ తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని, సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు అక్కడికి రావాలని సూచించారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను నిలిపివేయాలని, 22ఏ నిషేధిత జాబితా నుంచి ఆస్తులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. 22ఏ నిషేధిత జాబితా విషయంలో ప్రభుత్వం రాత్రికి రాత్రే జీవోలు జారీ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేష్, నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, బద్దం పరుశు రాంరెడ్డి, వీరేష్‌యాదవ్, వెంకన్న, నందికంటి శ్రీధర్, ఖలీల్, కార్పొరేటర్ విజయశాంతి, రాము, సునీత యాదవ్, శిరీషారెడ్డి, జగదీష్‌గౌడ్, రామచందర్ యాదవ్, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి జేబుసంస్థగా కేంద్ర ఎన్నికల సంఘం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో తెలంగాణలో ఎన్నికల సంఘం నిర్దాక్షిణ్యంగా ఓట్లను తొలగించిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. ఓటర్ల ముసాయిదా జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన నేపథ్యంలో గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము ప్రతి ఓటు హక్కు కాపాడాలని చూస్తున్నామని అన్నారు. ఎన్నికల సంఘం గైడ్‌లైన్స్‌తో చాలా నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈసీ ఉదాసీనంగా చూడటం కరెక్ట్ కాదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ 3.38 కోట్ల ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. ఎఎస్‌బీడీల పేరుతో 22 శాతం ఓట్లు తొలగించారని చెప్పారు. ఓట్ల తొలగింపునకు ప్రధాని మోదీతోపాటు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బాధ్యత వహించాలని అన్నారు. పేద ప్రజల ఓట్లు తొలగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలను 35 వేల మందిని నియమించిందని తెలిపారు. కానీ ఈసీ మాత్రం13,100 మందిని ఇచ్చినట్లు చూపిస్తుందని చెప్పారు. సామాన్యుడి ఓటు తొలగించే ప్రయత్నం చేస్తున్నారంటూ ఈ సందర్భంగా ఈసీపై నిప్పులు చెరిగారు. 2002లో ఓటు వేసి ఉండాలని కండిషన్‌తో చాలా మంది ఎనుమరేషన్ ఫామ్స్ ఇవ్వలేక పోయారని చెప్పుకొచ్చారు. దీంతో వారిని కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నారని వివరించారు. అన్ మ్యాపుడ్ ఓట్లు 32,37000 ఉన్నాయని అన్నారు. అలాగే 60,50,000 ఓట్లు సందేహంగా ఉన్నాయని చూపిస్తున్నారని పేర్కొన్నారు. దాంతో 92 లక్షల ఓట్లు ప్రశ్నార్థకంగా మారాయని ఆవేదనతో అన్నారు. 1.60 కోట్ల ఓట్లు ఎందుకు క్వశ్చన్ మార్క్ పెట్టారో చెప్పాలంటూ ఈసీని తెలంగాణ పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. దేశంలో ఓటు హక్కును తొలగించే అధికారం మీకు ఎవరు ఇచ్చారంటూ ఈసీని ఆయన సూటిగా ప్రశ్నించారు.

# బిఆర్ఎస్‌తో పోలిస్తే రెండింతలుగా భూ ఆక్రమణలు

(మొదటి పేజీ తరువాయి)

నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కేసీఆర్, రేవంత్‌రెడ్డి ప్రభుత్వాల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం ప్రజలకు కేటాయించిన భూములు, పరిశ్రమల కోసం ఇచ్చిన స్థలాలు, చివరకు ప్రభుత్వమే లేఅవుట్లు వేసి విక్రయించిన భూములను సైతం 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం దారుణమని ఈటల మండిపడ్డారు. దశాబ్దాలుగా రైతులు సాగు చేసుకుంటున్న భూములను లాక్కోవడం వెనుక భూమాఫియాకు అప్పగించే కుట్ర ఉందని ఆరోపించారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేసినప్పటికీ భూములను లాక్కునే ప్రభుత్వాల విధానంలో ఎలాంటి మార్పు రాలేదని ఈటల విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం భూ దందాలకు పాల్పడితే.. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అదే భూములను సెటిల్‌మెంట్ చేసుకుంటోందని ఆరోపించారు. గతంలో జరిగిన హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఖర్చు చేసిన డబ్బులు ఇలాంటి భూ దందాల ద్వారా వచ్చినవేనంటూ ఈటల సంచలన ఆరోపణలు చేశారు. గల్ఫ్ ఆయిల్ కంపెనీకి చెందిన భూములు ఫీనిక్స్ కంపెనీ ద్వారా ఎలా చేతులు మారాయో అందరికీ తెలుసని ఈటల పేర్కొన్నారు. ఈ వ్యవహారాల్లో పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. పేదలు, రైతులకు అన్యాయం చేస్తూ రియల్ ఎస్టేట్ మాఫియాలకు కొమ్ముకాయడం మానుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. భూ అక్రమాలకు వ్యతిరేకంగా బీజేపీ పోరాటం కొనసాగుతుందని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. అయితే, ఈ సమావేశంలో ఈటల చేసిన ఆరోపణలపై ప్రభుత్వం లేదా సంబంధిత వర్గాల స్పందన వెలువడాల్సి ఉంది.

# ఎల్‌నినో వేళ ప్రతి నీటి చుక్కకూ లెక్క ఉండాలి

**హైదరాబాద్,ఆగస్టు 18 :** ఆకాశం వైపు ఆశగా చూడటం ఒక్కటే జల నిర్వహణ కాదు... ఆనకట్టలో ఎంత నీరుంది, అందులో నిజంగా వినియోగించగలిగేది ఎంత, తాగునీటికి ఎంత కాపాడాలి, నిలువునా ఉన్న పంటకు ఎంత అందించగలం అన్న ప్రతి లెక్కలో శాస్త్రీయత, వాస్తవికత ఉండాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో మిగిలిన వర్షాకాలంపై అనిశ్చితి కొనసాగు తున్నందున 'తాగునీటి భద్రతకు తొలి ప్రాధాన్యం... అదే సమయంలో అందుబాటులో ఉన్న నీటితో ఖరీఫ్ పంటలకు గరిష్ఠ రక్షణ' అనే సూత్రంతో ముందుకు సాగాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. మంగళవారం జలసౌధలో రాష్ట్రంలోని జలాశయాల నీటిమట్టాలు, ప్రవాహాలు, మిగిలిన ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి అవకాశాలపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాబోయే సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో భారీగా వర్షాలు కురుస్తాయని, ఎగువ నుంచి పెద్దఎత్తున వరదలు వస్తాయని ముందుగానే ఊహించుకొని నీటి నిర్వహణ ప్రణాళికలు రూపొందించడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం చేతిలో ఉన్న నీరే ప్రామాణికం కావాలి... నమ్మదగిన ప్రవాహాలే అంచనాలకు ఆధారం కావాలి... వర్షపాతంపై శాస్త్రీయ విశ్లేషణెళి నిర్ణయాలకు దిక్సూచి కావాలి అని స్పష్టం చేశారు. మన విధానం సమతుల్యంగా, వివేకవంతంగా ఉండాలి. ప్రజల తాగునీటి అవసరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రమాదంలోకి నెట్టకూడదు. అదే సమయంలో తాగునీటి అవసరాలకు మించి అందుబాటులో ఉన్న నీరు జలాశయాల్లో ఉన్నప్పుడు పంటలు ఎండిపోతుంటే చూస్తూ ఉండకూడదు. ప్రతి నీటి విడుదల నిర్ణయం వాస్తవంగా వినియోగించగల నిల్వలు, నమ్మదగిన ప్రవాహాలు, వాస్తవిక వర్షపాత అంచనాల ఆధారంగానే జరగాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ÷ృష్ణా పరీవాహక ప్రాంతంలోని ప్రధాన జలాశయాల్లో మొత్తం 973.68 టీఎంసీల సామర్థ్యానికి గాను 746.12 టీఎంసీల నీరు ఉండి, 76.63 శాతం నిల్వలు నమోదయ్యాయని సమీక్షలో వెల్లడైంది. గోదావరి బేసిన్‌లో 306.20 టీఎంసీల సామర్థ్యానికి 208.38 టీఎంసీలు, అంటే 68.1 శాతం నీరు అందుబాటులో ఉందని అధికారులు వివరించారు. కృష్ణా నదిపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఉమ్మడి ప్రాజెక్టుగా ఉన్న నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం సుమారు 164 టీఎంసీల నీటి నిల్వ ఉందని అధికారులు మంత్రికి వివరించారు. ప్రాజెక్టు స్థూల సామర్థ్యం సుమారు 312 టీఎంసీలు కాగా, ఇంకా దాదాపు 47 శాతం మేర వరద జలాలను స్వీకరించే అవకాశం ఉందని తెలిపారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో 6.4 లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉన్న నేపథ్యంలో సాగునీటి అవసరాలను అత్యంత జాగ్రత్తగా అంచనా వేయాలని మంత్రి సూచించారు.

# రామప్ప దేవాలయంను సందర్శించిన జర్మనీ దేశస్తులు







**రామప్ప ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 18( పీపుల్స్ న్యూస్)**
మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయంను మంగళవారం జర్మనీ దేశానికి చెందిన డేనియల్ గ్రాస్, కెవిన్ పౌలుస్ లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరిశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. . ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్



కుమార్ వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ బ్యూటిఫుల్ టెంపుల్ రామప్ప అని కోనియాడారు. అనంతరం రామప్ప చెరువు సందర్శించి బోటింగ్ చేశారు. వారి



వెంట ఈవో ఇమ్మడి భాస్కర్, పవన్, రాకేష్, సాగర్, టూరిస్ట్ పోలిసులు శ్రీనివాస్, అరుణ్, దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు

# పైనంపల్లిలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు.



**ఖమ్మం/నేలకొండపల్లి/ఆగష్టు18/(పీపుల్స్ న్యూస్ )**
నేలకొండపల్లి మండలం, పైనంపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఈరోజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 376వ జయంతి. సందర్భంగా వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పిట్టల సూరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చూపిన ధైర్యసాహసాలను, ఆయన చేసిన పోరాటాలను కొనియాడారు. ప్రజల కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మండల పార్టీ నాయకులు,



సూరేపల్లి జ్ఞానరత్నం, పురాణం దివాకర్, జెల్లా సురేష్, కొండా హర్షవర్ధన్, రావెళ్ళ మురళి, ముడు రమేష్, ఏపూరి సత్యనారాయణ, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిట్యాల మండలానికి చెందిన జర్నలిస్టు రవితేజపై దాడి దుర్మార్గం:

- ఏడునూతుల నిశిధర్ రెడ్డి
- బిజెపి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు.
- దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 18( పీపుల్స్ న్యూస్)**
చిట్యాల మండలం చెందిన జర్నలిస్టు రవితేజపై జరిగిన దాడిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు ఏడునూతుల నిశిధర్ రెడ్డి అత్యంత తీవ్రంగా, ఘాటుగా, ఆగ్రహంతో ఖండించారు. భూపాలపల్లి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రవితేజను పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏడు నూతుల నిశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. జర్నలిస్టుపై దాడి చేయడం అంటే నేరుగా ప్రజాస్వామ్య గొంతును కిరాతకంగా నులివే యడమేనని తీవ్రంగా మండిపడ్డారు. వార్తలు రాసినందుకే జర్నలిస్టును లక్ష్యంగా చేసుకోవడం, ఆయన కుటుంబ సభ్యులను బెదిరించడం, దాడికి పాల్పడడం, అంతేకాకుండా కులం పేరుతో దూషించడం పూర్తిగా అమానుషం, అత్యంత హేయమైన, పాశవికమైన చర్యగా ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపై ఇలాంటి భౌతిక దాడులు చేయడం అరాచకానికి, గూండాయిజానికి పేర్ల కింద రావాలిపరాకాష్ట మాత్రమే కాకుండా సమాజానికే సవాల్ విసిరే దుశ్చర్య అని ఆయన ఘాటుగా విమర్శించారు. రవితేజపై దాడికి పాల్పడిన వారిపై



పోలీసులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా ఉక్కుపాదం మోపేలా అత్యంత కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత జర్నలిస్టుకు న్యాయం జరిగే వరకు బీజేపీ పూర్తిగా అండగా ఉంటుందని స్పష్టం చేశారు.జర్నలిస్టులను భయపెట్టి, నిజాలను అణచివేయాలనే ప్రయత్నాలు ఎంతమాత్రం సహించబోమని హెచ్చరించిన ఆయన, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు చివరి వరకు జర్నలిస్టులకు అండగా నిలుస్తామని, ఇలాంటి దాడులు పునరావృతమైతే తీవ్ర ప్రజా ఆగ్రహం తప్పదని ఏడునూతుల నిశిధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి ఎరుకల గణపతి జిల్లా ప్రధాన కార్యదర్శులు దొంగల రాజేందర్ తాడికొండ రవి కిరణ్ పెండ్యాల రాజు సీనియర్ నాయకులు కొమురయ్య సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్ రెడ్డి తదితరులున్నారు

# దళిత విలేకర్ ఆర్ బి న్యూస్ రిపోర్టర్ పుల్ల రవితేజ పై దాడి చేసిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి





**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 18(పీపుల్స్ న్యూస్)** అత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ కొత్తూరి రవీందర్,, సామాజిక ఉద్యమకారుడు ఎలుకటి రాజయ్య మాదిగ లు డిమాండ్ చేసారు... ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నటివంటి భాధితుడు పుల్ల రవితేజని కలిసి పరామర్శించడం జరిగింది..దళిత విలేకరి ని అతని ఇంటికి వెళ్లి తీవ్రంగా కొట్టడం వల్ల స్పృహ తప్పిపోయి కింద పడగ చనిపోయినాడు అని అనుకుని అక్కడే నిశ్చేష్ఠురాలై ఉన్న రవితేజ భార్య పై కనీసం మహిళ అని కూడా చూడకుండా ఇష్టం వచ్చినట్లు కొట్టి నోరు మూసి గొంతు నొక్కే ప్రయత్నం చేశారు.. ఇంత నాగరికత అభివృద్ధి చెందుతున్న ఈ ప్రస్తుత రోజుల్లో కులం అహంకారం చూసుకుని ఒక మాదిగ పత్రిక విలేకరిపై దాడి చేసిన కాంగ్రెస్ పార్టీ భూపాల్ పెల్లి ఎమ్మెల్యే తన అనుచరలైన ముక్కిరాల మధువంశీ మరియు మింగిని నటరాజ్ బొజ్జం వేణు మరో ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు తీవ్ర మైన దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి ఎస్ సి ఎస్ టి అట్రసిటీ కేసు హత్యాయత్నం కేసు నమోదు చేయాలి రిమాండ్ చేయాలనీ డిమాండ్ చేసారు...లేనియెడల కలిసి వచ్చిన అన్ని సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన లు నిర్వహిస్తామని హెచ్చరించారు... భూపాలపల్లి ఎంఎల్ ఎ గండ్ర సత్యనారాయణ రావుకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు కులం కోణంలో ఆలోచించి ఎం ఎల్ ఎ ఏమైనా కేసు ని నీరు గార్చే ప్రయత్నం చేస్తే మాదిగల దెబ్బ ఏంటో రుచి చూపిస్తామని హెచ్చరించారు....ఈ కార్యక్రమం లో ఎం ఆర్ పి ఎస్- టి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్,, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల సతీష్ మాదిగ,, భూపాలపల్లి జిల్లా నియోజకవర్గ ఇంచార్జి శీలపాక హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ పాపన్న గౌడ్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

- ఏడునూతుల నిశిధర్ రెడ్డి
- జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశిధర్ రెడ్డి

**ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 18 (పీపుల్స్ న్యూస్)**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ గడ్డపై సామాన్య ప్రజల కోసం పోరాడిన మహావీరుడని అన్నారు. సామాజిక అసమానతలు, అణచివేతకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు.పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం సర్దార్ పాపన్న గౌడ్ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ధైర్యం, ఆత్మగౌరవం, సమానత్వం కోసం ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.తెలంగాణ చరిత్రలో సర్దార్ పాపన్న గౌడ్‌కు ప్రత్యేక స్థానం ఉందని, ఆయన సేవలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి ఎరుకల గణపతి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాటికొండ రవి కిరణ్ , పెండ్యాల రాజు దొంగల రాజేందర్ , జిల్లా కార్యదర్శి శివరాత్రి వేణు ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుప్ప





## అపరమేధావి డా.జి. దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు.



**ఖమ్మం/ఆగస్ట్18/(పీపుల్స్ న్యూస్)**
ఖమ్మం జిల్లా నేలకొండపల్లి లో మంగళవారం నాడు అపర మేధావి డా. దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అపరమేధావి డా. దివ్యమూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ దివ్యమూర్తి మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ గొప్పతనాన్ని తెలియజేశారు, బహుజన ధీరత్వానికి ప్రతీక పాపన్న గౌడ్ అని, పేద ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన వ్యక్తి అని, ప్రజలందరినీ సమానత్వం చేయడం కోసం పోరాటం చేసిన వ్యక్తి అని, కుల మత వివక్షతలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాతినిధ్యం కల్పిస్తూ సమ సమాజ స్థాపనకు బాటలు వేశారని ,నేటి సమాజం సర్దార్ పాపన్న గౌడ్ ఆశయాలను నెరవేర్చాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభిమానుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, కందర బోయిన భాను, రామకృష్ణ గౌడ్, మైసా ఉపేందర్, భారతమ్మ, నీలమ్మ, శోభ, రోహిత్, పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్న విగ్రహాన్ని తొలగించడం దుర్మార్గమైన చర్య ను తీవ్రంగా ఖండిస్తున్న

**- ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

**- తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే నిర్మించాలి లేదంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు.**



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 18 (పీపుల్స్ న్యూస్)**
తెలంగాణ ఉద్యమకారుడు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని అభిమానులు ఒక ప్రైవేటు స్థలంలో నెలకొల్పితే ఈ దుర్మార్గపు కాంగ్రెస్ ప్రభుత్వం విగ్రహాన్ని కూల్చి వేయడాన్ని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తీవ్రంగా ఖండించారు.నర్సంపేట నియోజకవర్గానికి ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తీసుకువచ్చి దేవదూల నీటిని నర్సంపేట ప్రజలకు అందించిన గొప్ప మహా నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి.
తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ తీసుకురా వడంలోతన వంతు పాత్రను వహించి లాఠీ దెబ్బలను తిని తెలంగాణ సాధించిన ఒక ఉద్యమ కారుడిని తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కారు అవమానించడం దుర్మార్గమైన చర్య కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబం ఆత్మఘోష తగలక తప్పదు పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని తొలగించినతామాత్రాన లక్షల ప్రజల గుండెల్లో పెద్ది సుదర్శన్ రెడ్డి ఉన్నాడని సంగతి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వం గుర్తుంచుకోవాలని కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు తన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని నర్సంపేట లోనే ప్రభుత్వం ఏర్పాటు చేయాలని లేకుంటే నర్సంపేట ప్రజల చేతిలో మీకు రాబోయే రోజుల్లో బుద్ధి చెబుతారని కాకులమర్రి లక్ష్మణ్ బాబు హెచ్చరించారు...

## తెలంగాణ ఉద్యమకారుల సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా కత్తెరమల్ల రమేష్ నియామకం





సాధ్యం ! సాధ్యం !! ఉద్యమకారుల ఆశయాలను సాధిద్దాం !!!
తెలంగాణ ఉద్యమకారుల సమితి
(రి. నెం. 495/2026)
అధ్యక్షులు : తోడేటి శంకర్ గౌడ్
Cell : 9491404333, 8367087666
ఇం.నెం. 8-6-397/ఏ/1, భగత్‌సింగ్‌నగర్, 11వ డివిజన్, గోదావరిఖని-505 214, జి॥ పెద్దపల్లి-తెలంగాణ.
Ref No. TUS/032
తేది 06.08.2026

నియామక పత్రము

తెలంగాణ ఉద్యమకారుల సమితి(టీయూఎస్)కు మలి దశ ఉద్యమకారులు కత్తెరమల్ల రమేష్, తండ్రి: ఎల్లయ్య, నివాసము: ఎన్‌టీపీసీ రామగుండం, మం॥ రామగుండం, పెద్దపల్లి జిల్లా గారిని పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా నియమిస్తున్నాము. కత్తెరమల్ల రమేష్ గారు పెద్దపల్లి జిల్లాలో నిజమైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు పోరాడాలి.
ఇట్లు

For Telangana Udyamakarula Samithi
President
తోడేటి శంకర్‌గౌడ్
అధ్యక్షులు,
తెలంగాణ ఉద్యమకారుల సమితి

**రామగుండం ఎన్టీపీసీ,ఆగస్టు 17 (పీపుల్స్ న్యూస్)**
తెలంగాణ ఉద్యమకారుల సమితి (టి యు ఎస్ ) పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా మలిదశ ఉద్యమకారుడు కత్తెరమల్ల రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు సమితి రాష్ట్ర అధ్యక్షుడు తోడేటి శంకర్ గౌడ్ గురువారం ప్రకటన విడుదల చేస్తూ నియామక పత్రాన్ని అందించారు.ఎన్టీపీసీ రామగుండం ప్రాంతానికి చెందిన కత్తెరమల్ల రమేష్ (తండ్రి: ఎల్లయ్య) మలిదశ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరించారని గుర్తుచేశారు.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ. పెద్దపల్లి జిల్లా పరిధిలోని నిజమైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరేంత వరకు సమితి తరపున నిరంతరం పోరాడాలని రమేష్‌కు సూచించారు.తనపై నమ్మకంతో పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన తెలంగాణ ఉద్యమకారుల సమితి నాయ కత్వానికి రమేష్ ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని ఉద్యమకారుల సంక్షేమం, హక్కుల సాధన కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు.

## ములుగు జిల్లా కలెక్టర్ బోర్కాడే హేమంత్, ఐ.ఏ.ఎస్. ని సన్మానించిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 18( పీపుల్స్ న్యూస్)**
ములుగు జిల్లా కలెక్టర్ బోర్కాడే హేమంత్, ఐ.ఏ.ఎస్. ని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ( టి జి వో ఎస్ ) ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ నెల 16వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా ములుగు జిల్లా ఉమ్మడి సమీకృత కార్యాలయాల భవనం (ఐ డివో సి) ప్రారంభోత్సవం, అలాగే రాష్ట్ర పంచాయతీరాజ్ రోడ్ల పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించి విజయవంతం చేసినందుకు జిల్లా కలెక్టర్ శ్రీ బోర్కాడే హేమంత్, ఐ.ఏ.ఎస్. కి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా శాఖ పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా అధ్యక్షులు శ్రీ ఎం. సంపత్ రావు కలెక్టర్‌ను సన్మానించారు. అదేవిధంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ సి.హెచ్. మహేందర్ ని కూడా జిల్లా అధ్యక్షులు శ్రీ ఎం. సంపత్ రావు సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీజీవో ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల జీవన్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీ కొమరయ్య, ఉపాధ్యక్షులు కే. శిరీష, శ్రీ విజయ భాస్కర్, శ్రీ ఏ. రాజ్ కుమార్, శ్రీ బి. యశ్వంత్, జాయింట్ సెక్రెటరీలు శ్రీ రఫీక్, శైలజ, శ్రీ డి. రాజు, శ్రీ రహీముద్దీన్, అలాగే ప్రేమలత, శ్రీ ధర్మానాయక్, శ్రీ కృపాకర్, శ్రీ సంజీవ రావు, పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 365వ జయంతి వేడుకలు ఘనంగా





**రామగుండం ఎన్టీపీసీ, ఆగస్టు 17 (పీపుల్స్ న్యూస్)**
రామగుండం బీ పవర్‌హౌస్ గేటు వద్ద ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రాంగణంలో ఆయన 365వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఎన్టీపీసీ గౌడ సంఘం, (గోపా) అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన వీరోచిత పోరాటం, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి, ప్రజల కోసం చూపిన ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం ఆయన చూపిన బాటలో నడుస్తామని ప్రతిజ్ఞ చేస్తూ ఘన నివాళు లు అర్పించారు. నాయకులు, గౌడ సంఘం సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో జయంతి వేడుకలు విజయవంతంగా ముగిశాయి.ఈ కార్యక్రమంలో( గోపా) విశ్వభారతి విద్యాసంస్థల అధినేత, (గోపా )జిల్లా ప్రధాన కార్యదర్శి బందారం యాదగిరి గౌడ్, లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని శతాబ్ది అధ్యక్షులు, (గోపా) ఆర్గనైజింగ్ సెక్రటరీ మాచిడి మహేందర్ గౌడ్, రాష్ట్ర గౌడ సంఘం నాయకులు సింగం సత్తయ్య గౌడ్, పెద్దంపేట శంకర్ గౌడ్ మేరుగు తదితరులు పాల్గొన్నారు.అలాగే గౌడ సంఘం నాయకులు తిరుమల సురేందర్ గౌడ్, దుర్గప్రసాద్ గౌడ్, వెంకటేష్ గౌడ్, భూమేష్ గౌడ్, కోరికొప్పుల రాజమల్ల గౌడ్, గున్నాల శ్రీధర్ గౌడ్, జనార్ధన్ గౌడ్, నిమ్మరాజుల రవితో పాటు పలువురు నాయకులు, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌పై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం:

- **పథకాల రద్దు ప్రశ్నే లేదు.. కోర్టు స్టే వల్లే నిధుల పంపిణీకి తాత్కాలిక ఆటంకం**
- **పేద ఆడబిడ్డల వివాహాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది**
- **రాజకీయ ఉనికి కోసం బీఆర్ఎస్ ధర్నాలు, ప్రకాష్ నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దర్గా కరుణాకర్**



మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ప్రకాష్ నగర్ డివిజన్ పరిధిలో మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ లిబండి రమేష్ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తోందంటూ బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నవని డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దర్గా కరుణాకర్ తీవ్రంగా విమర్శించారు. పేద కుటుం బాలకు, నిరుపేద ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే ఈ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలను ప్రజలకు వివరించకుండా రాజకీయ లబ్ధి కోసం ధర్నాలు, ఆందోళనలు నిర్వహిస్తూ ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని కరుణాకర్ ఆరోపించారు. ప్రస్తుతం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలుపై ఏర్పడిన సమస్యకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని, గత ప్రభుత్వ హయాంలో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులకు సంబంధించిన న్యాయపరమైన అంశాల కారణంగానే కోర్టులో వివాదం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పథకానికి సంబంధించి సరైన చట్టబద్ధత లేకుండా, లోపభూయిష్టమైన ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం వల్లే న్యాయస్థానంలో సమస్యలు తలెత్తాయని కరుణాకర్ తెలిపారు. ఈ నేపథ్యంలో హైకోర్టు తాత్కాలికంగా స్టే విధించడంతో ప్రస్తుతం నిధుల పంపిణీకి ఆటంకం ఏర్పడిందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాన్ని రద్దు చేయలేదని, న్యాయస్థానం పరిధిలో ఉన్న అంశాన్ని చట్టపరంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు ప్రాధాన్యత ఇస్తూ, అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనం అందేలా చర్యలు చేపడుతోందని ఆయన తెలిపారు. పథకానికి సంబంధించిన నిధులను గ్రీన్ ఛానల్ ద్వారా విడుదల చేస్తూ వస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు.ప్రస్తుతం ఏర్పడిన న్యాయపరమైన సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధంగా ఉందని, అవసరమైతే హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసి పథకాల నిరంతర అమలుకు మార్గం సుగమం చేయడానికి చర్యలు తీసుకుంటుందని కరుణాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బేగంపేట రమేష్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రామదేవి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎరుకల సురేష్, కొండ కిరణ్, నరేందర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఘనంగా జయంతి



**మూడు చింతలపల్లి(ఆగస్టు 18) :-**
మూడు చింతలపల్లి మున్సిపల్ చౌరస్తా వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని మూడు చింతలపల్లి స్థానిక కౌన్సిలర్ ర్యాకల నీరజ్ గౌడ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ జాము రవి, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుండ్లపల్లి మల్లేష్ గౌడ్ హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా నాయకులు చైర్మన్ జామురవి, నీరజ్ గౌడ్ లు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాజిక సమానత్వం,అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడని కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోనీ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీవో ౯౭ రద్దు చేయాలి.. లేకుంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమం

- ప్రభుత్వ పాలిటెక్నిక్‌లను కాపాడేందుకు విద్యార్థులు, పూర్వ విద్యార్థుల భారీ నిరసన.
- రామంతాపూర్ JNGP వద్ద ధర్నా.. తెలంగాణ పాలిటెక్నిక్ విద్యార్థి సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఎరవెల్లి జగన్ హెచ్చరిక.











**హైదరాబాద్ : ఆగస్టు 18 (పీపుల్స్ న్యూస్ )**
ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఐటీఐల విలీనానికి సంబంధించిన జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతమైన ఉద్యమాలు చేపడతామని తెలంగాణ పాలిటెక్నిక్ విద్యార్థి సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఎరవెల్లి జగన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.మంగళవారం రామంతాపూర్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వ పాలిటెక్నిక్ (జీచీ+ూ) వద్ద పాలిటెక్నిక్ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు భారీగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థల బంద్, ధర్నాలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ ఆందోళనలకు విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**జీవో 97పై తీవ్ర అభ్యంతరం.**
ఈ సందర్భంగా ఎరవెల్లి జగన్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన వివాదాస్పద . వీం. చీశీ. 97ను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దశాబ్దాల చరిత్ర కలిగిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను పబ్లిక్–ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో నడిచే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' పరిధిలోకి తీసుకురావడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.విలువైన ప్రభుత్వ కళాశాలల భూములు, విద్యా వనరులను ప్రైవేటు లేదా కార్పొరేట్ ప్రయోజనాలకు ఉపయోగించుకునే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు.

**ప్రభుత్వ పాలిటెక్నిక్‌ల స్వతంత్రతను కాపాడాలి.**
ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, వాటి భవిష్యత్తుపై విద్యార్థులు, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులతో సమగ్ర చర్చలు జరపకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరికాదని విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు.
పాలిటెక్నిక్, ఐటీఐ విద్యాసంస్థల భవిష్యత్తుపై ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.

**లాటరల్ ఎంట్రీ హక్కును కొనసాగించాలి.**
డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులకు ఇంజనీరింగ్‌లో B.Tech రెండో సంవత్సరంలో నేరుగా ప్రవేశం కల్పించే జుజుజు లాటరల్ ఎంట్రీ విధానాన్ని యథాతథంగా కొనసాగించాలని **విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి.**
డిప్లొమా విద్యార్థుల ఉన్నత విద్యా అవకాశాలను దెబ్బతీసే విధానాలను తీసుకురావద్దని ప్రభుత్వాన్ని కోరారు.

**"విద్యార్థులను కేవలం కార్మికులుగా మార్చొద్దు"**
సాంకేతిక విద్య పేరుతో విద్యార్థులను కేవలం పరిశ్రమలకు అవసరమైన కార్మిక శక్తిగా తయారు చేసే విధానాలను వ్యతిరేకిస్తామని నాయకులు అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యతో పాటు ఉన్నత విద్యకు వెళ్లే అవకాశాలు కూడా సమానంగా ఉండాలని పేర్కొన్నారు.

**ఉచిత సాంకేతిక విద్యకు రక్షణ కల్పించాలి.**
ౡౠౢ మోడల్ పేరుతో భవిష్యత్తులో ఫీజులు పెరిగే పరిస్థితి రావద్దని విద్యార్థులు కోరారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందుతున్న ఉచిత లేదా తక్కువ ఖర్చుతో కూడిన సాంకేతిక విద్య, స్కాలర్‌షిప్‌లు కొనసాగించాలని డిమాండ్ చేశారు.

**'శక్తి' శాఖ పరిధిలోకి మార్పుపైనా అభ్యంతరం.**
పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలలను 'శక్తి' శాఖ పరిధి లోకి మారుస్తూ తీసుకున్న నిర్ణయాన్ని కూడా వెంటనే వెనక్కి తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. విద్యా సంస్థల పరిపాలన, భవిష్యత్తుపై స్పష్టత ఇవ్వాలని కోరారు.

**ఆకునూరి మురళి కమిషన్ సిఫార్సులపై చర్చించాలి.**
ఆకునూరి మురళి కమిషన్ సిఫార్సులతో పాటు సాంకేతిక విద్యా రంగానికి సంబంధించిన అంశాలపై విద్యా నిపుణులు, విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, పూర్వ విద్యార్థులతో ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.

**రాష్ట్రవ్యాప్తంగా బంద్.. భారీ ధర్నాలు.**
విద్యార్థి సంఘాల రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తెలంగాణవ్యాప్తంగా ప్రభుత్వ పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలల్లో విద్యార్థులు బంద్, ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. పలు జిల్లాల్లో విద్యార్థులు ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు చేపట్టి జీవో 97ను రద్దు చేయాలని నినదించారు.హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక రామంతాపూర్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వ పాలిటెక్నిక్ (జీచీ+ూ), కూలీ కుతుబ్ షా పాలిటెక్నిక్ కళాశాలల వద్ద విద్యార్థులు, పూర్వ విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.

**పూర్వ విద్యార్థుల సంఘీభావం.**
ఈ ఉద్యమానికి వందలాది మంది పూర్వ విద్యార్థులు కూడా మద్దతుగా నిలిచారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగామని, తమకు విద్యను అందించిన సంస్థల స్వతంత్ర ప్రతిపత్తి, భవిష్యత్తును కాపాడేందుకు ప్రస్తుత విద్యార్థుల పక్కన నిలబడతామని పూర్వ విద్యార్థులు స్పష్టం చేశారు.

**సచివాలయం ముట్టడికి వెనుకాడం.**
ప్రభుత్వం ఇప్పటికైనా మొండివైఖరిని విడనాడి జీవో 97పై పునరాలోచన చేయాలని ఎరవెల్లి జగన్ డిమాండ్ చేశారు. జీవోను రద్దు చేయకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని, అవసరమైతే సచివాలయం ముట్టడి కార్యక్రమానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. "ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను కాపాడే వరకు పోరాటం ఆపేది లేదు" అని విద్యార్థి సంఘాల నాయకులు స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో జీచీ+ూ పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు జనార్ధన్, సుదీర్, వంశీ తదితరులు పాల్గొని విద్యార్థుల ఉద్యమానికి సంఘీభావం తెలిపారు.

# రామగుండం ఎన్టీపీసీ సి ఎస్ ఆర్ అధికారి చిలుముల శంకర్ కు ప్రశంసా పత్రం ప్రదానం




**రామగుండం ఎన్టీపీసీ,ఆగస్టు 17 (పీపుల్స్ న్యూస్)**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రామగుండం ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని మహాత్మా గాంధీ స్టేడియంలో పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్ట్ జీఎం ముకుల్ రాయ్ చేతుల మీదుగా ప్రాజెక్ట్ సీఎస్ఆర్ విభాగానికి చెందిన అధికారి చిలుముల శంకర్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.సీఎస్ఆర్ విభాగంలో శంకర్ అందించిన ఉత్తమ సేవలకు, ప్రాజెక్ట్ పరిధిలోని ప్రజల సంక్షేమానికి చేసిన కృషికి గుర్తింపుగా యాజమాన్యం ఈ పురస్కారాన్ని అందజేసింది. ఈ సందర్భంగా ఎన్టీపీసీ ఉన్నతాధికారులు, తోటి ఉద్యోగులు చిలుముల శంకర్ కు అభినందనలు తెలియజేశారు.

# బాలికలకు హెచ్‌పీవీ టీకాలు





**రామగుండం ఎన్టీపీసీ,ఆగస్టు 18 (పీపుల్స్ న్యూస్)**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లక్ష్మీపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం బాలికలకు హెచ్‌పీవీ టీకాలు అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 14 ఏళ్ల వయస్సు కలిగిన బాలికలకు హెచ్‌పీవీ టీకాలను అందించారు.బాలికల్లో భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ముప్పును తగ్గించేందుకు హెచ్‌పీవీ టీకా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వైద్యాధికారులు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సకాలంలో టీకాలు వేయించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. ఈ సందర్భంగా బాలికలకు హెచ్‌పీవీ టీకా ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ కిరణ్, లక్ష్మీపూర్ వైద్యాధికారి డాక్టర్ బి. మాణిక్యం రెడ్డి, వైద్య సిబ్బంది విమలా, ప్రభ, ఆశా కార్యకర్తలు, ఎం. తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సీసీటీవీ ఏర్పాటుపై అవగాహన.

**బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యాపారులకు పోలీసుల సూచనలు.**



**మల్కాజిగిరి కమిషనరేట్: క్రైమ్ బ్యూరో ఆగస్టు 18 (పీపుల్స్ న్యూస్)**
నేరాల నియంత్రణ, ప్రజల భద్రతకు సీసీటీవీ కెమెరాలు కీలకమని బొల్లారం పోలీసులు పేర్కొన్నారు. బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో షాపు యజమానులు, వ్యాపారులు, సహచరి గ్రూప్ సభ్యులతో సీసీటీవీల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నేరాల నివారణతో పాటు, ఏదైనా నేరం జరిగినప్పుడు దర్యాప్తులో సీసీటీవీ ఫుటేజీ ఎంతగానో ఉపయోగపడుతుందని పోలీసులు వివరించారు. వ్యాపార సముదాయాలు, దుకాణాలు, రద్దీ ప్రాంతాలు, ముఖ్య కూడళ్లలో నాణ్యమైన సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అలాగే సీసీటీవీ కెమెరాలను నిరంతరం పనిచేసేలా నిర్వహించడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో పోలీసులకు ఫుటేజీ అందించి దర్యాప్తుకు సహకరించాలని వ్యాపారులను కోరారు.ప్రజల భాగస్వామ్యంతోనే నేర రహిత, సురక్షిత సమాజాన్ని నిర్మించగలమని పోలీసులు స్పష్టం చేశారు.

# విద్యుత్ ఉద్యోగుల ఛలో విద్యుత్ సౌధ - మహా ధర్నా విజయవంతం చేయండి

- ములుగు జిల్లా చైర్మన్ కన్నూరి రంగారావు, సెక్రెటరీ జనరల్ గుర్రం ఉదయ భాస్కర్ పిలుపు



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 18 ( పీపుల్స్ న్యూస్)**
తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగుల సమస్యల సాధనకై విద్యుత్ ఉద్యోగుల ఛలో విద్యుత్ సౌధ – మహా ధర్నా కార్యక్రమం 19 బుధవారం ఉదయం 11 గంటలకు విజయవంతం చేయాలని ములుగు జిల్లా చైర్మన్ కన్నూరి రంగారావు,సెక్రెటరీ జనరల్ గుర్రం ఉదయ భాస్కర్,కన్వీనర్ రాజు కన్నా,కో కన్వీనర్ ఎన్.వేణు గోపాల్ లు పిలుపునిచ్చారు.ఈ మేరకు మంగళవారం ములుగు విద్యుత్ డిఈ కార్యాలయం ముందు వాల్ పోస్టర్లు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ కేంద్ర నాయకత్వం విద్యుత్ సౌదా ముందు బుధవారం ఉదయం 11 గంటలకు తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమానికి యూనియన్లకు, అసోసియేన్లకతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు.వారి డిమాండ్లు1)ఉద్యోగులు, ఆర్టిజన్లు, పెన్షనర్లకు సంబంధించిన పిఆర్సీ 2026 వేతన సవరణ కమిటీని ఏర్పాటు చేయాలి.2)యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని బొగ్గు హ్యాండ్లింగ్ ప్లాంట్,యాష్ హ్యాండ్లింగ్ ప్లాంట్ ఓఅండ్ఎం కార్య కలాపాలను సమగ్రంగా ఔట్ సోర్సింగ్ చేయడాన్ని ఉపసంహ రించాలి.3)ఆర్టిజన్లకు ఏపిఎస్ ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలి.అన్ మ్యాన్డ్ డిస్ట్రిబ్యూ షన్ వర్కర్లను ఆర్టిజన్లుగా అబ్జర్వ్ చేయడంతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలి.4) 1999 నుండి 2004 మధ్య నియ మించబడిన ఉద్యోగులకు జిపిఎఫ్,పెన్షన్ సౌకర్యం కల్పించాలి.5)ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు అన్నికేడర్లలో నియామకాలు చేపట్టాలి. 6)మహా రాష్ట్ర మోడల్ ప్రకారం రైతుడిస్కం ను ఏర్పాటు చేయాలి.7) సీలింగ్ పరిమితి లేకుండా ఈపిఎఫ్ ఉద్యోగులకు యాజమాన్య వాటా చెల్లించాలి. 8)అన్ని కేడర్లలో ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించాలి.9)టిజి ట్రాన్స్ కో,టిజి డిస్కంలలో సబ్ స్టేషన్ షిఫ్ట్ ఆపరేషన్ కోసం పోస్టులను మంజూరు చేసి నూతన నియామకాలు చేపట్టాలి. 10)జిపిఎఫ్ పెన్షనర్లతో సమానంగా ఈపిఎఫ్,రిటైర్డ్ ఉద్యోగులకు వైద్య సౌకర్యాలు కల్పించాలి. 11)2022 వేతన సవరణ లోని పేస్కేల్స్ లో ఉన్న లోపాలను సరిచేయాలి.12) సాధారణ బదిలీలు చేపట్టాలి.13) జెన్కో లో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలి.14) ట్రాన్స్ మిషన్,డిస్ట్రిబ్యూ షన్ నెట్వర్క్ ను మెరుగు పరచాలని డిమాండ్ చేశారు.విద్యుత్ ఉద్యోగుల ఐక్యత వర్థిల్లాలి –టిజిపిఈ జేఏసీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో బి. కృష్ణారావు,ఎ.వెంకట్ రెడ్డి ఎస్కే జహురుద్దీన్,డి.రామచంద్రయ్య, ఎం.వేణు,ఎం.శ్రవణ్ కుమార్,ఎస్. రమేష్,రాజు,నాగేశ్వరావు, వివిధ సంఘాల విద్యుత్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

బుధవారం,
ఆగస్టు 19, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# బాలానగర్‌లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు

- అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహాయోధుడు పాపన్న గౌడ్ -- పులి శివకుమార్ గౌడ్
- బాలు బహుజన కళాబృందం ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ..



**బాలానగర్ ఆగస్టు 19 ( పీపుల్స్ న్యూస్)**
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో తెలంగాణ బహుజన యోధుడు, ప్రజా వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు మంగళవారం బాలానగర్‌లో ఘనంగా నిర్వహించారు. బాలానగర్ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పులి శివకుమార్ గౌడ్, మాజీ అధ్యక్షుడు పులి శ్రీకాంత్ పటేల్ గౌడ్ ఆధ్వర్యంలో బాలానగర్ ప్రధాన రహదారి వద్ద ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, ఏ-బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పరెడ్డి, మాజీ కౌన్సిలర్ లక్ష్మయ్య హాజరయ్యారు. వారు పాపన్న గౌడ్ విగ్రహానికి పూలవ ాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బాలు బహుజన కళాబృందం ప్రత్యేక ప్రదర్శన కార్యక్రమానికి విశేష ఆకర్షణగా నిలిచింది.ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహాయోధుడు పాపన్న ఈ సందర్భంగా బాలానగర్ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పులి శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ.. అణగారిన వర్గాల నుంచి ఎదిగి, సామాన్య ప్రజలనే తన పోరాట శక్తిగా మలుచుకుని తెలంగాణ నేలపై స్వీయ పాలనకు పునాది వేసిన అసాధారణ ప్రజా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధికార ప్రతినిధి మధు మోహన్, టీడీపీ కార్యదర్శి చిలకూరి హరిచంద్, ఐఎన్‌టీయూసీ నాయకుడు కూన రవీందర్ గౌడ్, బీజేపీ బాలానగర్ అధ్యక్షుడు డా. కిరణ్, న్యాయ నిపుణులు ఎల్.ఎస్. రావు, ఎంఐఎం నాయకుడు మహంకాళి శంకర్, కాంగ్రెస్ నాయకులు పులి శ్రీకాంత్ గౌడ్, సదా గౌడ్, దండు రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మహిళా నాయకులు, గౌడ సంఘం ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు అర్పించారు.

# వర్షాధార పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి



**తుర్కపల్లి ఆగస్టు 18**
రైతులు వర్షాధార పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం దత్తాయ పల్లి గ్రామ పంచాయితీ నందు ఎల్నినో వాతావరణ పరిస్థితులపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి ఉమారాణి మాట్లాడుతూ ఎల్ నీనో ప్రభావం నేపథ్యంలో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని వర్షాధారల పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. రైతులు అధిక నీటి అవసరం ఉన్న పంటలకు బదులు స్థానిక పరిస్థితులకు అనుకూలమైన వర్షాధార పంటలను ఎంపిక చేయడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చు అని అన్నారు. వర్షాభావ పరిస్థితుల వలన రైతులు స్వల్ప కాలికంగా పండే ఉలువలు, పెసర్లు, మినుములు, నువ్వులు, జొన్న లు పండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జిట్టా బాలకృష్ణ ,కారోబార్ ఎరుకల స్వామి, రైతులు దేవరుప్పుల మల్లేష్, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# మల్కాజ్గిరిలో టిఆర్ఎస్ పార్టీ నుండి అధిక మొత్తములో కాంగ్రెస్లోకి చేరిక



**మల్కాజ్గిరి ఆగస్టు 18**
మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీ నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు మాజీ కార్పొరేటర్ ఏ.కే మురుగేష్ తో కలిసి నరసింహస్వామి మాజీ టెంపుల్ చైర్మన్ జి కృష్ణ గౌడ్, జి గమేష్ గౌడ్, జి ఎల్లేష్,కె శ్రీనివాస్ రెడ్డి, ఏ శ్రీనివాస్ గౌడ్, మొగెందర్, దేవి, ఈశ్వర్, బాలరాజ్, సూరి, మల్లారెడ్డి, సాయి చారి,షేక్ అబ్బాస్, ఎల్లేష్, అబ్బన్న, నరసింహ, స్వామి కుమార్, సైదులు, రాజు, విక్రమ్, రాజేష్, బోర్వెల్ శ్రీనివాస్, వెంకట్, రాజ్, ఎల్లేష్, లక్ష్మణ్ నాయక్, పాల్గొన్నారు

# మల్కాజ్గిరిలో బిఆర్ఎస్ పార్టీ నుండి అధిక మొత్తములో కాంగ్రెస్లోకి చేరిక



**మల్కాజ్గిరి ఆగస్టు 18**
మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీ నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు మాజీ కార్పొరేటర్ ఏ.కే మురుగేష్ తో కలిసి నరసింహస్వామి మాజీ టెంపుల్ చైర్మన్ జి కృష్ణ గౌడ్, జి గమేష్ గౌడ్, జి ఎల్లేష్,కె శ్రీనివాస్ రెడ్డి, ఏ శ్రీనివాస్ గౌడ్, మొగెందర్, దేవి, ఈశ్వర్, బాలరాజ్, సూరి, మల్లారెడ్డి, సాయి చారి,షేక్ అబ్బాస్, ఎల్లేష్, అబ్బన్న, నరసింహ, స్వామి కుమార్, సైదులు, రాజు, విక్రమ్, రాజేష్, బోర్వెల్ శ్రీనివాస్, వెంకట్, రాజ్, ఎల్లేష్, లక్ష్మణ్ నాయక్, పాల్గొన్నారు

# 283 గజాల ప్రభుత్వ భూమిలో నాలుగు అంతస్తుల భవనం!

- ప్రభుత్వ భూమి అని నిర్ధారణ.. పట్టపగలే నిర్మాణం.. రెవెన్యూ అధికారులు ఎందుకు మౌనం?






**కుత్బుల్లాపూర్: ఆగస్టు 18 (పీపుల్స్ న్యూస్)**
గాజులరామారం డివిజన్ పరిధిలోని మహాదేవపురం సర్వే నంబర్ 329లోని 283 గజాల స్థలం ప్రభుత్వ భూమిగా నిర్ధార ణ అయినప్పటికీ, అదే స్థలంలో నాలుగు అంతస్తుల భవనం నిర్మాణం జరుగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పట్టపగలే నిర్మాణ పనులు కొనసాగుతున్నా సంబంధిత రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన రెవెన్యూ అధికారులు నిర్మాణాన్ని అడ్డుకోవడంలో ఎందుకు విఫలమవుతున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మాజీ కార్పొరేటర్‌కు సంబంధించిన ఈ నిర్మాణంపై అధికారులు నోటీసులు జారీ చేయడం మినహా కఠిన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ భూమి అని నిర్ధారణ ఉన్నప్పుడు నిర్మాణం ఎలా కొనసాగుతోం ది? నాలుగు అంతస్తుల భవనం నిర్మాణానికి ఎవరి అనుమతులు ఉన్నాయి? అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అనే ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సర్వే నంబర్ 329లోని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని, అక్రమ నిర్మాణం ఉంటే తక్షణమే నిలిపివేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# నూతన ఎస్సై శ్రీకాంత్ రెడ్డిని కలిసిన ఉపేందర్ శర్మ

**వలిగొండ ఆగస్టు 18**



వలిగొండ మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డిని వలిగొండ పురోహితులు పచ్చల ఉపేందర్ శర్మ మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కౌకుంట్ల రాజశేఖర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు,పనుమటి గణేష్ రెడ్డి,గోద భాను గౌడ్,ముద్దం నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**సైబరాబాద్ కమిషనరేట్,క్రైమ్ బ్యూరో ఆగస్టు 18 (పీపుల్స్ న్యూస్):**
రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందిన సంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం......... ఈ నెల 16న సుమారు మధ్యాహ్నం 3:00 గంటల సమయంలో, ఇనార్బిట్ మాల్‌లోని లైఫ్‌స్టైల్ స్టోర్‌లో పనిచేస్తున్న భారతి ముఖి (26) పూజా అశోక్ అలోన్ (26) లు భోజనం తీసుకురావడానికి ఐటీసీ కోహినూర్ సమీపానికి వెళ్లారు. భోజనం తీసుకుని తిరిగి ఇనార్బిట్ మాల్ వైపు వస్తూ, మాల్ ఎదురుగా రోడ్డు దాటుతున్న సమయంలో టీజీ-09-జీ-0666 నంబర్ గల కారు డ్రైవర్ సంజుష్ వాహనాన్ని అధిక వేగంతో, నిర్లక్ష్యంగా నడుపుతూ భారతి ముఖిని ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో భారతి ముఖి తలకు తీవ్ర రక్తస్రావ గాయమైంది. వెంటనే ఆమెను అదే వాహనంలో జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు ఆమె అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.ఈ ఘటనపై ఫిర్యాదు మేరకు మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అధికారుల కీలక సమావేశం.. హైదరాబాద్ మెట్రో ఫేజ్--2కు అనుమతులపై చర్చ..

**హైదరాబాద్** మెట్రో ఫేజ్--2కు సంబంధించిన అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే మెట్రో ప్రాజెక్టుకు అవసరమైన ఎన్‌సీఓలను త్వరగా జారీ చేయాలని పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ సంబంధిత అధికారులను కోరారు. ఈ మేరకు సచివాలయంలో కేంద్ర, రాష్ట్ర శాఖల అధికారులతో జయేష్ రంజన్ సమన్వయ సమావేశం నిర్వహించారు. జయేష్ రంజన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హెచ్ఎమ్ఆర్ఎల్ ఎండీ, హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు.కేంద్ర అనుమతుల కోసం డీపీఐఐటీ నెట్‌వర్క్ ప్లానింగ్ గ్రూప్ ప్రక్రియలో భాగంగా ఈ సమావేశం నిర్వహించారు. ఫేజ్--2లో భాగంగా 7 కారిడార్ల ద్వారా మొత్తం 122.9 కిలోమీటర్ల మేర మెట్రోను విస్తరించేందుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ఇందుకు సంబంధించిన భూసేకరణ, రైల్వే క్రాసింగ్‌లు, మూసీ నది దాటే ప్రాంతాలు, గ్యాస్ పైప్‌లైన్లు, విమానాశ్రయ పరిధిలో నిర్మాణ అనుమతులపై సమావేశంలో చర్చ జరిగింది. ప్రతిపాదిత కారిడార్లకు అన్ని శాఖలు త్వరితగతిన ఎన్‌సీఓలు జారీ చేయాలని సర్ఫరాజ్ అహ్మద్ విజ్ఞప్తి చేశారు. ఫేజ్--2 పనులు ముందుకు సాగితే హైదరాబాద్‌లో ప్రజా రవాణా వ్యవస్థ మరింత విస్తరించి, నగరంలో ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడే అవకాశం ఉంది.

## కూల్చిన చోటే మళ్లీ నిర్మాణం..

# రెవెన్యూ అధికారులకు సవాల్!

●"మా జోలికి వస్తే రెవెన్యూ కార్యాలయం ముట్టడిస్తాం"

మహాదేవపురం కాలనీ సభ్యులు బహిరంగ హెచ్చరిక?







**కుత్బుల్లాపూర్ : ఆగస్టు 18 (పీపుల్స్ న్యూస్)** ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయన్న సమాచారంతో కుత్బు ల్లాపూర్ రెవెన్యూ అధికారులు స్పందించి, సర్వే నంబర్ 329లో నిర్మాణం తొలగించారు. ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిం చారు.అయితే అధికారులు కూల్చివేసిన ప్రాంతంలోనే తిరిగి నిర్మాణ పనులు చేపట్టడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ భూమి ప్రభుత్వ భూమి కాదని, తమకు పట్టా భూమి అని పేర్కొంటున్న మహాదేవపురం కాలనీ సభ్యుడు.. ఒకవైపు సర్వే నంబర్ 329 ప్రభుత్వ భూమి అని రెవెన్యూ అధికారులు చెబుతు ఒడగా, మరోవైపు అది తమ పట్టా భూమి అంటూ నిర్మాణదా రులు వాదిస్తుండటంతో అసలు భూమి హక్కులపై స్పష్టత అవసరమనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.అధికారులు కూల్చివేసిన చోటే తిరిగి నిర్మాణం కొనసాగుతున్న నేపథ్యంలో రెవెన్యూ శాఖ తదుపరి చర్యలు ఏమిటి? నిర్మాణాన్ని పూర్తిగా అడ్డుకుంటారా? లేక మౌనం వహిస్తారా? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.ప్రభుత్వ భూమి విషయంలో ఉన్నతాధికారులు సమగ్ర సర్వే చేసి రికార్డుల పరిశీలన చేపట్టి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని స్థానికులు కోరుతున్నారు.




## జన హృదయ నేత స్వర్గీయ కొత్తకోట దయాకర్ రెడ్డి 73 వ జయంతి



**నర్వ ఆగస్టు 18** నర్వ మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహం దగ్గర స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి 73 వ జయంతి వేళ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి నిర్వహించారు ఇట్టి జయంతి వేడుకలకు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి జగదభిరామిరెడ్డి మాజీ సర్పంచ్ పి కురుమారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి వివేకవర్ధన్ రెడ్డి పోలీస్ జగన్ మోహన్ రెడ్డి మక్తల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి నర్వ గ్రామ సర్పంచ్ టి హనుమంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్ శరణప్ప కృష్ణయ్య తదితరులు అభిమానులు పాల్గొన్నారు

## ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు




**వలిగొండ ఆగస్టు 18**
వలిగొండ పట్టణ కేంద్రంలో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి మాట్లాడుతూ తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, వీరత్వానికి ప్రత్యేకంగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సబ్బండ వర్గాల ప్రజలకు రాజకీయ సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి మరచిపోలేనిదని కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలని సమసమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో మొగల్ చక్రవర్తుల కు వ్యతిరేకంగా పోరాడి గోల్కొండ కోటపై జెండా ఎగరవేసిన గొప్ప బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు బొడిగేసుదర్శన్, కొండూరు శ్రీరాములు, సత్తయ్య, పల్లెర్ల రామచందర్, గౌడ సంఘం అధ్యక్షుడు కొండూరు అంజయ్య, పాలకూర వెంకటేశం, పబ్బు సురేందర్, కంకల కిష్టయ్య, బత్తిని దేవేందర్, కొండూరు సాయి, శ్రీరాములు,బొడిగె సాయిలు, మునుకుంట్ల బిక్షపతి, కొండూరు సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతను నిర్ధారించడానికి ప్రత్యేక తనిఖీలు

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 18 (పీపుల్స్ న్యూస్) :**
హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఉచిత ఎడమ వైపు మార్గానికి ఆటంకం కలిగించడం , మైనర్ డ్రైవింగ్ (మైనర్లు వాహనాలు నడపడం) ఉల్లంఘనలపై నిరంతరం ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఈ నెల 12 నుంచి 18వ తేది వరకు నిర్వహించిన ఈ ప్రత్యేక తనిఖీల్లో ఉచిత ఎడమ వైపు మార్గానికి ఆటంకం కలిగించిన వారిపై మొత్తం (1015) కేసులు, మైనర్ డ్రైవింగ్ ఉల్లంఘనలపై (334) కేసులు నమోదయ్యాయి. మెరుగైన ట్రాఫిక్ క్రమశిక్షణ, రహదారి భద్రతను నిర్ధారించడానికి ఈ ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఫ్రీ-లెఫ్ట్ రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలిగించవద్దని, మైనర్లను వాహనాలు నడపడానికి అనుమతించవద్దని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా వాహన యజమానులు, తల్లిదండ్రులు తమ వాహనాలను మైనర్లకు ఇవ్వకూడదని సూచిస్తున్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వ్యక్తులకు వాహనాన్ని ఇవ్వడం కూడా నేరమని, చట్టపరమైన నిబంధనల ప్రకారం వాహన యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. రహదారి భద్రత, సులువైన ట్రాఫిక్ పురోగతిని దృష్టిలో ఉంచుకుని వాహనదారులు, ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కోరుతున్నారు. జాగరూకులైన పౌరులు ఎవరైనా ట్రాఫిక్ ఉల్లంఘనలను గమనిస్తే హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు అయిన ఫేస్‌బుక్ , ఎక్స్/ట్విట్టర్ (ఁ) ద్వారా గానీ లేదా ట్రాఫిక్ హెల్ప్‌లైన్ నంబర్ 9010203626 ద్వారా గానీ ఫిర్యాదు చేయవచ్చని విజ్ఞప్తి చేస్తున్నారు.

## వన్‌వే ట్రాఫిక్ నిర్వహణ తీరును పరిశీలించిన నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్







**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 18 (పీపుల్స్ న్యూస్):**
కేబీఆర్ పార్క్ పరిసరాల్లో అమలవుతున్న వన్‌వే ట్రాఫిక్ నిర్వహణ తీరును నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ మంగళవారం బైక్‌పై స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదనపు సీపీ (శాంతిభద్రతలు) తఫ్సీర్ ఇక్బాల్, జాయింట్ సీపీ (ఎస్బీ, శాంతి భద్రతలు, నార్త్ రేంజ్) ఎస్.ఎమ్.విజయ్ కుమార్, లతో కలిసి ఆయన ఈ పర్యటన చేపట్టారు. ఈ క్రమంలో ఫిల్మ్‌నగర్, రోడ్ నంబర్ 45, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, వెంకటగిరి, కేబీఆర్ పార్కు ప్రధాన ద్వారం, ముగ్ధ, బసవతారకం, అగ్రసేన్ జంక్షన్ల మీదుగా ప్రయాణిస్తూ వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ పరిస్థితులను నిశితంగా సమీక్షించారు.వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై క్షేత్రస్థాయి అధికారులకు తగు సూచనలు చేశారు. ట్రాఫిక్ సమస్యల నివారణకు, సాఫీ ప్రయాణానికి ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ ట్రాఫిక్ డి.జోయల్ డేవిస్, డీసీపీ ట్రాఫిక్ కాజల్ సింగ్, పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**వలిగొండ ఆగస్టు 18**
వలిగొండ పట్టణ కేంద్రంలో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను గౌడ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, వీరత్వానికి ప్రత్యేకంగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సబ్బండ వర్గాల ప్రజలకు రాజకీయ సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి మరచిపోలేనిదని కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలని సమసమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో మొగల్ చక్రవర్తుల కు వ్యతిరేకంగా పోరాడి గోల్కొండ కోటపై జెండా ఎగరవేసిన గొప్ప బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి,గీత కార్మిక సంఘం అధ్యక్షుడు కొండూరు అంజయ్య, పబ్బు స్వామి గౌడ్, బత్తిని దేవేందర్ గౌడ్, మారగోని సత్యనారాయణ, రాగిర్ మధు, బత్తిని నరసింహ,బందరాపు లింగస్వామి, పబ్బు సురేందర్ , పంజాల రమేష్,కొండూరు వెంకన్న, శ్రీరాములు,పాలకూర వెంకటేశం, మారగోని శ్రీనివాస్, బొడిగె సుదర్శన్, బత్తినిశేఖర్ ,బత్తిని శేట్టయ్య, కొండూరు సాయి, పబ్బు మల్లయ్య సత్తయ్య, పాల్గొన్నారు.

# మౌంట్ ఎలబ్రస్‌పై త్రివర్ణ పతాకం.

- ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్!
- ఏలూరు రూరల్ ఎస్సై వెంకటేశ్వరరావు ప్రతిభ




**ఏలూరు, ఆగస్టు 18,** రష్యాలోని 5,642 మీటర్ల ఎత్తైన మౌంట్ ఎలబ్రస్ శిఖరాన్ని అధిరోహించి, 100 మీటర్ల భారీ జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తూ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఏలూరు రూరల్ ఎస్ఐ వేముల వెంకటేశ్వరరావు స్థానం సాధించారు. వెంకటేశ్వరరావు మంగళవారం ఏలూరు జిల్లాకి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏలూరు పోలీసుల ఆధ్వర్యంలో గ్రామ పురవీధులలో ఓపెన్ టాప్ కారులో స్వాగతం పలికి ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఎస్సై వెంకటేశ్వరరావును అభినందించి ఘనంగా సత్కరించారు.




వృత్తి నిర్వహణలో బాధ్యతలు నిర్వహించడంతోపాటు అరుదైన రికార్డు సాధించి దేశానికి ఖ్యాతి తెచ్చి పెట్టిన వెంకటేశ్వరరావు ప్రతిభను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ శ్రీ వై. ప్రసాద్ రావు, డీఎస్పీ శిరిడి శ్రావణ్ కుమార్ , పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం వ్యాపారి నెటుల శోభారాణిపై పి.డి. యాక్ట్ నమోదు

● ఛత్రినాక ఇన్స్పెక్టర్ ఎస్. కోటేశ్వర్ రావు వెల్లడి

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 18 (పీపుల్స్ న్యూస్)**

హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వరుసగా అక్రమ మద్యం/గుడుంబా విక్రయాలకు పాల్పడుతున్న అలవాటుపడిన నేరస్థురాలు నెటుల శోభారాణి అలియాస్ లలితపై పి.డి. యాక్ట్ కింద చర్యలు తీసుకున్నట్లు ఛత్రినాక పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్. కోటేశ్వర్ రావు తెలిపారు. హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం.. హైదరాబాద్, ఉప్పుగూడ, లలితాబాగ్ ప్రాంతానికి చెందిన నెటుల శోభారాణి ఏ లలిత (50), భర్త సుశీల్ కుమార్, సుదీర్ఘకాలంగా అక్రమ మద్యం దందాకు పాల్పడుతోంది. ఈమెపై హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో మొత్తం 33 కేసులు నమోదయ్యాయి. గతంలో పలు కేసులు పెట్టి, ముందస్తు నిరోధక చర్యలు చేపట్టినప్పటికీ ఆమె తన వైఖరిని మార్చుకోకుండా అక్రమ వ్యాపారాన్ని కొనసాగించింది. ఇటీవల అతి తక్కువ కాలంలోనే మళ్లీ 7 కేసుల్లో నిందితురాలిగా తేలడం ఆమె నేర స్వభావానికి నిదర్శనమని ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు. సత్ప్రవర్తన కోసం స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, హైదరాబాద్ ముందు ఈమెను రెండుసార్లు బైండ్ ఓవర్ చేయడం జరిగింది. అయినప్పటికీ బైండ్ ఓవర్ గడువు ముగియక ముందే మళ్లీ నేరాలకు పాల్పడి నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించింది. దీంతో ఆమె సమర్పించిన రూ. 15,000 , రూ. 20,000 పూచీకత్తు సొమ్మును ప్రభుత్వం జప్తు చేసింది. పదే పదే చట్టాన్ని




ఉల్లంఘిస్తూ ప్రజాశాంతికి భంగం కలిగిస్తున్నందున, కమిషనర్ ఆఫ్ పోలీస్, హైదరాబాద్ జారీ చేసిన పి.డి. యాక్ట్ ఉత్తర్వుల మేరకు మంగళవారం ఛత్రినాక పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. తగిన పత్రాలను అందజేసి, చంచల్‌గూడ మహిళా సెంట్రల్ జైలుకు తరలించారు. అక్రమ మద్యం వ్యాపారానికి పాల్పడేవారు ఎన్నిసార్లు కేసులు నమోదైనా వైఖరి మార్చుకోకపోతే వారిపై ఇలాంటి కఠినమైన పి.డి. యాక్ట్ చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# బీఫార్మసీలో ప్రధమ ర్యాంకు సాధించిన పల్లెపాటి సౌందర్య.

- దశాబ్ద కాలం తర్వాత జేఎన్టీయూ కి దక్కిన అరుదైన గౌరవం...
- పేద కుటుంబం నుంచి వికసించిన విద్యా కుసుమం....





**రాజాపేట, ఆగస్టు 18 ):**

రాజాపేట తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ గా చక్కటి విధులు నిర్వహిస్తున్న పల్లెపాటి నరసింహులు రోజా దంపతుల కూతురు పల్లెపాటి సౌందర్య బీఫార్మసీలో జేఎన్టీయూ యూనివర్సిటీ లో మొదటి ర్యాంకు సాధించింది. రాజపేట లోని శ్రీ రామకృష్ణ విద్యా మందిర్ లో ప్రాథమిక, మాంటిసోరి హై స్కూల్ లో ఉన్నత విద్యను అభ్యసించి ఇంటర్ విద్య బండ్లగూడలో చదివిన సౌందర్య జేఎన్టీయూ యూనివర్సిటీ కె.వి. కె.సి.పి. లో బీఫార్మసీ విద్యాభ్యాసం చేసి ప్రథమ ర్యాంకు సాధించి అందరి మన్ననలు పొందింది. 1997లో జేఎన్టీయూ లో ప్రథమ ర్యాంకు సాధించగా తిరిగి 10 సంవత్సరాలకు పల్లెపాటి సౌందర్య ద్వారా మొదటి స్థానాన్ని దక్కించుకున్నారు. పేద కుటుంబంకు కు చెందిన పల్లెపాటి నరసింహులు రోజా దంపతుల కూతురు సౌందర్య చిన్నప్పటినుండి చక్కటి విద్యాభ్యాసంతో ప్రాథమిక ఉన్నత ఇంటర్ స్థాయిలలో అత్యుత్తమ మార్కులతో ర్యాంకులు సాధిస్తూ బీఫార్మసీలో ఏకంగా మొదటి ర్యాంకును సాధించుకుంది. పేదింట్లో వికసించిన విద్యా కోసం పల్లెపాటి సౌందర్య ఎంఫార్మసీ చేయనున్నట్లు తన లక్ష్యాన్ని చేరుకోనున్నట్లు తెలిపింది. తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే విద్యలో రాణిస్తున్నట్లు సౌందర్య అన్నారు.

# రాజాపేట లో మట్టి నీరే మంచినీరు

- మిషన్ భగీరథ అధికారులు స్పందించాలని విన్నపం
- జలసాధన సమితి కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్..



**రాజాపేట, ఆగస్టు 18:** రాజపేట మండల కేంద్రంలో మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న నీరు మట్టితో కలిసి సరఫరా అవుతుంది అని జలసాధన సమితి కన్వీనర్ బిఆర్ఎస్ మండల నాయకులు ఎర్రగోకుల జస్వంత్ తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ నల్లాల ద్వారా ఇంటింటికి సరఫరా అవుతున్న నీరు అపరిశుభ్రంగా ఉంటుందని తెలిపారు. ఈ విషయంపై మిషన్ భగీరథ అధికారులు స్పందించకపోవడం న్యాయం కాదన్నారు. దాదాపు నెల రోజుల నుండి ఎరుపు వర్ణంలో మట్టి నీరు సరఫరాగుతున్నట్లు దీంతో ప్రజలు అనారోగ్య పడనున్నారని ఆరోపించారు. ప్రజలకు అనా రోగ్య ఇబ్బందులు కలగాకముందే మిషన్ భగీరథ అధికారులు స్పందించాలని జస్వంత్ డిమాండ్ చేశారు.

# హైదరాబాద్‌లో భారీగా కల్తీ నెయ్యి ముఠా గుట్టురట్టు

● 36 టన్నుల కల్తీ నెయ్యి, రసాయనాలు స్వాధీనం




**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 18 (పీపుల్స్ న్యూస్) :** రాజధాని నగరంలో ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కల్తీ నెయ్యి తయారీ, విక్రయ ముఠాలపై హైదరాబాద్ కమిషనర్స్ టాస్క్ ఫోర్స్ ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ సంయుక్తంగా దాడులు జరిపి. మంగళవారం హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఒకేసారి 130 ప్రాంగణాల్లో (39 తయారీ కేంద్రాలు, 91 విక్రయ దుకాణాలు) ఆకస్మిక తనిఖీలు నిర్వహించి భారీ కల్తీ నెయ్యి దందాను బట్టబయలు చేశారు. ఈ దాడుల్లో దాదాపు 36 టన్నుల కల్తీ నెయ్యి, దానికి ఉపయోగించే ముడి పదార్థాలు, హానికర రసాయనాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సంఘటనా స్థలంలో ఫుడ్ సేఫ్టీ ఇన్‌స్పెక్టర్లు శాంపిల్లను సేకరించి ల్యాబ్‌కు పంపగా, స్వాధీనం చేసుకున్న సరుకును తదుపరి చట్టపరమైన చర్యల కోసం ఫుడ్ సేఫ్టీ అథారిటీకి అప్పగించారు. కల్తీ నెయ్యిని ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేసి "100% ప్యూర్ నెయ్యి", "ప్రీమియమ్ నెయ్యి", "ఫార్మ్ ఫ్రెష్ నెయ్యి", "నేచురల్ నెయ్యి" అనే పేర్లతో మార్కెట్లోకి వదులుతున్నారు. వీటిపై ఎలాంటి ఎఫ్ఎస్ఎస్ఎఐ లైసెన్స్ నంబర్, బ్యాచ్ నంబర్, తయారీ/ఎక్స్‌పైరీ తేదీలు ఉండటం లేదు. విచారణలో నిందితులు అత్యంత ప్రమాదకరమైన పద్ధతుల్లో కల్తీ నెయ్యిని తయారు చేస్తున్నట్లు తేలింది. కల్తీకి వాడే మిల్క్ క్రీమ్‌ను మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి తెప్పిస్తున్నారు. నాసిరకం పదార్థాలతో అతి తక్కువ ఖర్చుతో తయారు చేసి, మార్కెట్‌లో అసలు నెయ్యి ధరలకు విక్రయిస్తూ భారీగా అక్రమ అర్జనకు పాల్పడుతున్నారు. తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాలకు కూడా దీనిని సరఫరా చేస్తున్నారు. పామ్ ఆయిల్, పామ్ కర్నెల్ ఆయిల్‌కు బీటా-కెరోటిన్, ఎసిటిక్ యాసిడ్ ఈస్టర్, లాక్టిక్ యాసిడ్, మోనోగ్లిజరైడ్స్ వంటి రసాయనాలను కలిపి ల్యాబ్ పరీక్షల్లో దొరక్కుండా జాగ్రత్తపడుతున్నారు. వీటిని తినడం వల్ల ట్రాన్స్-ఫ్యాట్ పెరిగి, బాడ్ కొలెస్ట్రాల్ ఎక్కువవుతుంది. గుండె జబ్బులు, స్ట్రోక్ (పక్షవాతం), గుండె సంబంధిత సమస్యలు వస్తాయి. జీర్ణక్రియ సమస్యలు, కాలేయం (లివర్), మూత్రపిండాల (కిడ్నీ) పై తీవ్ర ప్రభావం పడుతుంది. చర్మ అలర్జీలు, దీర్ఘకాలిక జీవక్రియ సమస్యలు వస్తాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని వారి నుంచి సుమారు 25.5 టన్నుల కల్తీ నెయ్యి, సుమారు 8.7 టన్నులు క్రీమ్ (ముడి సరుకు). 1,200 లీటర్లు పామ్ ఆయిల్, 600 లీటర్లు వనస్పతి (డాల్డా), 3 రకాలకు చెందిన 6 బాటిళ్లు కృత్రిమ నెయ్యి సువాసన ద్రవాలు, 30 కేజీలు స్టార్చ్ (పిండి పదార్థం), 36 టన్నులు స్వాధీనం చేసుకున్నారు. కల్తీ ఆహారంపై పోరాటంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని హైదరాబాద్ నగర సీపీ వి.సి. సజ్జనార్ తెలిపారు. నాణ్యమైన, గుర్తింపు పొందిన సీల్డ్ ప్యాకెట్లను మాత్రమే కొనుగోలు చేయాలి. ప్యాకెట్‌పై ఎఫ్ఎస్ఎస్ఎఐ లైసెన్స్ వివరాలు ఉన్నాయో లేదో గమనించాలన్నారు. తక్కువ ధరకు లభించే బ్రాండ్ లేని, విడి నెయ్యి/పాల ఉత్పత్తులను కొనకూడదన్నారు. మీ ప్రాంతంలో ఎక్కడైనా కల్తీ నెయ్యి లేదా అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాలు తయారు చేస్తుంటే








ఎమర్జెన్సీ నంబర్ 112 లేదా ఎ-ఖీూూ హెల్ప్‌లైన్ నంబర్ 8712661212 కు సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచబడతాయన్నారు. ఈ ప్రత్యేక దాడులను టాస్క్ ఫోర్స్ డీసీపీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ నాయకత్వంలో ఎ-ఖీూూ ఇన్‌స్పెక్టర్లు ఎన్. రంజిత్ కుమార్ గౌడ్, ఎమ్. అంజయ్య, సబ్‌ఇన్‌స్పెక్టర్లు రమ్య, అభిలాష్, శంకర్, కృష్ణ, అఖిల్ సిబ్బంది విజయవంతంగా నిర్వహించారు

# సర్వే నంబర్ 329 ప్రభుత్వ భూమే!

- సేత్వార్ రికార్డులతో స్పష్టత..

**నిర్మాణాలకు అనుమతులు ఇవ్వొద్దంటూ GHMCకి ఎమ్మార్వో లేఖ**





**కుత్బుల్లాపూర్: ఆగస్టు 18 (పీపుల్స్ న్యూస్)**
గాజులరామారం డివిజన్ పరిధిలోని మహాదేవపురం సర్వే నంబర్ 329 ప్రభుత్వ భూమిగా ఉన్నట్లు రెవెన్యూ రికార్డులు, సేత్వార్ వివరాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ భూమికి సంబంధించి కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారి నిర్వహించిన సర్వే నివేదిక ఆధారంగా ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ, ఈ సర్వే నంబర్‌లో భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వవద్దని +నవీజ అధికారులకు లేఖ రాసినట్లు సమాచారం.

**సేత్వార్‌లోనే అసలు భూ స్వరూపం**

తెలంగాణతో పాటు పూర్వ హైదరాబాద్ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సేత్వార్ ప్రాథమిక చారిత్రక భూ రికార్డుగా ఉపయోగించబడింది. సర్వే నంబర్, భూమి విస్తీర్ణం, భూమి స్వభావం, హక్కుదారుల వివరాలు వంటి ప్రాథమిక వివరాలు ఇందులో నమోదు చేసేవారు. సుమారు 1920--1956 మధ్య కాలంలో సర్వే ప్రక్రి యలో భాగంగా రూపొందించిన ఈ రికార్డులు అనం తరం ఏర్పడిన పహాణీ, అడంగల్, ఖాస్రా పహాణీ వంటి రెవెన్యూరికార్డులకుకీలక ఆధారాలుగా ఉపయోగపడ్డాయి.

**ప్రభుత్వ భూములను పట్టా భూములుగా ప్రచారం?**

మహాదేవపురం పరిధిలోని ప్రభుత్వ భూములను కొందరు వ్యక్తులు ప్రైవేట్ భూములుగా ప్రచారం చేస్తూ, వెంచర్లు ఏర్పాటు చేసి అమాయక ప్రజలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. నకిలీ లేదా వివా దాస్పద పత్రాల ఆధారంగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నా యా? అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ భూమి విషయంలో రెవెన్యూ రికార్డులు స్పష్టంగా ఉన్నప్పటికీ, దానిని పట్టా భూమిగా ప్రచారం చేస్తూ క్రయవిక్రయాలు జరిపితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**నిర్మాణ అనుమతులపై రెవెన్యూ శాఖ అభ్యంతరం**

సర్వే నంబర్ 329కు సంబంధించి రెవెన్యూ శాఖ సర్వే నివేదికను పరిగణనలోకి తీసుకుని, ప్రభుత్వ భూమిలో నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకూడదని +నవీజకి ఎమ్మార్వో లేఖ రాయడం ఇప్పుడు కీలకంగా మారింది. అయితే ఇప్పటికే ఈ ప్రాంతంలో నిర్మాణాలు కొనసాగుతున్నట్లయి తే వాటికి అనుమతులు ఎలా వచ్చాయి? ఎవరు అనుమతులు ఇచ్చారు? ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు జరుగుతున్నట్లు రెవెన్యూ శాఖకు స్పష్టత ఉన్నప్పుడు తదుపరి చర్యలు ఏమిటి? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**ఉన్నతాధికారులు దృష్టి సారించాలి**

సర్వే నంబర్ 329 భూమిపై ఉన్న రెవెన్యూ రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించి, ప్రభుత్వ భూమిని కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ భూములను ప్రైవేట్ భూములుగా చూపించి ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు ఉంటే వాటిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.













# జన హృదయ నేత స్వర్గీయ కొత్తకోట దయాకర్ రెడ్డి 73 వ జయంతి



**నర్వ ఆగస్టు 18** నర్వ మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహం దగ్గర స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి 73 వ జయంతి వేళ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి నిర్వహించారు ఇట్టి జయంతి వేడుకలకు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి జగదభిరామిరెడ్డి మాజీ సర్పంచ్ పి కురుమారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి వివేకవర్ధన్ రెడ్డి పోలీస్ జగన్ మోహన్ రెడ్డి మక్తల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి నర్వ గ్రామ సర్పంచ్ టి హనుమంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్ శరణప్ప కృష్ణయ్య తదితరులు అభిమానులు పాల్గొన్నారు

# ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు




**వలిగొండ ఆగస్టు 18**
వలిగొండ పట్టణ కేంద్రంలో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి మాట్లాడుతూ తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, వీరత్వానికి ప్రత్యేకంగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సబ్బండ వర్గాల ప్రజలకు రాజకీయ సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి మరచిపోలేనిదని కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలని సమసమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో మొగల్ చక్రవర్తుల కు వ్యతిరేకంగా పోరాడి గోల్కొండ కోటపై జెండా ఎగరవేసిన గొప్ప బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు బొడిగేసుదర్శన్, కొండూరు శ్రీరాములు, సత్తయ్య, పల్లెర్ల రామచందర్, గౌడ సంఘం అధ్యక్షుడు కొండూరు అంజయ్య, పాలకూర వెంకటేశం, పబ్బు సురేందర్, కంకల కిష్టయ్య, బత్తిని దేవేందర్, కొండూరు సాయి, శ్రీరాములు,బొడిగె సాయిలు, మునుకుంట్ల బిక్షపతి, కొండూరు సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**వలిగొండ ఆగస్టు 18**
వలిగొండ పట్టణ కేంద్రంలో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను గౌడ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, వీరత్వానికి ప్రత్యేకంగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సబ్బండ వర్గాల ప్రజలకు రాజకీయ సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి మరచిపోలేనిదని కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలని సమసమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో మొగల్ చక్రవర్తుల కు వ్యతిరేకంగా పోరాడి గోల్కొండ కోటపై జెండా ఎగరవేసిన గొప్ప బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి,గీత కార్మిక సంఘం అధ్యక్షుడు కొండూరు అంజయ్య, పబ్బు స్వామి గౌడ్, బత్తిని దేవేందర్ గౌడ్, మారగోని సత్యనారాయణ, రాగిర్ మధు, బత్తిని నరసింహ,బందరాపు లింగస్వామి, పబ్బు సురేందర్ , పంజాల రమేష్,కొండూరు వెంకన్న, శ్రీరాములు,పాలకూర వెంకటేశం, మారగోని శ్రీనివాస్, బొడిగె సుదర్శన్, బత్తినిశేఖర్ ,బత్తిని శెట్టయ్య, కొండూరు సాయి, పబ్బు మల్లయ్య సత్తయ్య, పాల్గొన్నారు.

# విజయవాడలో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీ.

- జెండా ఊపి ప్రారంభించిన ఆర్ అండ్ బి ఇంజనీర్-ఇన్-చీఫ్ వి.రామచంద్ర
- మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు







**విజయవాడ,18.08.2026. పత్రికా ప్రకటన**
కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ చేపట్టిన 'నశా ముక్త్ భారత్ అభియాన్' (ఎన్ఎమ్ బిఏ),లో భాగంగా రాష్ట్ర రోడ్లు భవనాల (ఆర్ అండ్ బి) శాఖ ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద ఈ ర్యాలీని ఆర్ అండ్ బి ఇంజనీర్-ఇన్-చీఫ్ వి. రామచంద్ర జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ,రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్‌పై ప్రజలను చైతన్యపరచాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రస్తుతం యువతను పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని ప్రాథమిక దశలోనే అరికట్టకపోతే సమాజానికి తీరని నష్టం వాటిల్లుతుందన్నారు. పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను తెలుసుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, తమ పరిధిలోని వారికి కూడా అవగాహన కల్పించాలని ఈ ర్యాలీని చేపట్టడం జరిగిందన్నారు. సమాజానికి పెను ముప్పుగా మారిన మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలని, మత్తు రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు..ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ కె.నవీన్ మాట్లాడుతూ సమాజానికి పెను ముప్పుగా మారిన మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు, డ్రగ్స్‌కు బానిస కాకుండా ఆరోగ్యకరమైన, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో, యువతలో చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ బెంజ్ సర్కిల్ మీదుగా ఆర్ అండ్ బి శాఖ హెచ్ఓడీ భవనం వరకు సాగింది. అవగాహన ర్యాలీలో సూపరింటెండెంట్ ఇంజనీర్ జి.వి. భాస్కరరావు, ఇఇ రవిశంకర్, డిఇఇ వై.శశిభూషణ్ తో పాటు శాఖకు చెందిన సుమారు 100 మందికి పైగా అధికారులు, ఉద్యోగులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలతో ప్రజల్లో చైతన్యం నింపారు.

# ఆరుతడి పంటలకు ప్రాధాన్యమివ్వండి

- పీఎండీఎస్ విధానంతో పంటలకు స్థిరత్వం
- ఎల్‌నినో పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోండి
- ప్రకృతి వ్యవసాయం అన్నదాతలకు వరం
- పొలం పిలుస్తోంది కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ






**ఎన్టీఆర్ జిల్లా/మైలవరంఆగస్టు 18, 2026**
ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ముందస్తు ప్రణాళికతో పంటల సాగు చేపట్టాలని తెలిపారు.
మైలవరం మండలం, మొరుసుమిల్లిలో మంగళవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ప్రస్తుతం సాగుచేస్తున్న పంటలు, ఆ పంటల సాగుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు ఎల్‌నినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రణాళికను వివరించారు. ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పుల కారణంగా పంటలకు నష్టం వాటిల్లినప్పుడు రైతులకు ఆర్థిక రక్షణ కల్పించడంలో పంటల బీమా ఎంతో కీలకమని తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటలకు ప్రాధాన్యతనిస్తూ, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. పీఎండీఎస్ పంటల సాగు ద్వారా నేలలో ఉష్ణోగ్రత తగ్గి, తేమ ఎక్కువ కాలం నిల్వ ఉండి పంటల స్థిరత్వం పెరుగుతుందన్నారు. అధిక ఆదాయాన్నిచ్చే ఉద్యాన పంటల సాగుతో పాటు పశు పోషణపైనా దృష్టిసారించాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రకృతి వ్యవసాయం అన్నదాతలకు వరమని.. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గిస్తూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు నేల సారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించి, రైతులను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు అందించడం జరుగుతోందని.. వీటిని రైతులు సద్వినియోగం చేసుకుని, సమర్థవంతమైన పంటల సాగు విధానాలను అవలంబించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి పీఎండీఎస్ పంటల క్షేత్రాన్ని సందర్శించారు. కార్యక్రమంలో రైతులతో పాటు జిల్లా వ్యవసాయ అధికారి సీహెచ్ తిరుమలదేవి, వ్యవసాయ శాఖ ఏడీ ఎం.శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి కె.సంధ్యారాణి, వ్యవసాయ, అనుబంధ శాఖల పాల్గొన్నారు.

# ఏపీ ఎయిమ్స్ యాప్‌తో పారదర్శక సేవలు

- జిల్లా వ్యాప్తంగా తగినంత ఎరువుల నిల్వలు
- ఎరువుల సరఫరా వ్యవస్థపై నిరంతర పర్యవేక్షణ
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**ఎన్టీఆర్ జిల్లా/మైలవరంఆగస్టు 18, 2026**
రైతులకు ఎరువుల సరఫరాలో పారదర్శకత, సమర్థత పెంపొందించేందుకు ఏపీ ఎయిమ్స్ యాప్ దోహదం చేస్తోందని.. జిల్లాలో రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన మేరకు నిల్వలు అందుబాటులో ఉంచినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం మైలవరం మండలం, మొరుసుమిల్లిలో పీఏసీఎస్ ఎరువుల సరఫరా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎరువుల కేంద్రంలో అందుబాటులో ఉన్న వివిధ రకాల ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఇప్పటివరకు జరిగిన సరఫరాకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. ఏపీ ఎయిమ్స్ యాప్‌పై రైతుల నుంచి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా పీఏసీఎస్‌ల వద్ద 2,532 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు ఎరువుల విక్రేతల వద్ద 4,148 మెట్రిక్ టన్నులు ఉన్నట్లు తెలిపారు. డీఏపీని చూస్తే పీఏసీఎస్‌ల వద్ద 591 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు ఎరువుల విక్రేతల వద్ద 586 మెట్రిక్ టన్నులు ఉన్నట్లు వెల్లడించారు. ఎరువుల విక్రయాలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు లేదా సమస్యలు ఉంటే కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ 9154970454 ను సంప్రదించవచ్చని సూచించారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా ఎరువుల సరఫరా వ్యవస్థను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషిచేస్తున్నామని.. వ్యవసాయ సీజన్ పూర్తయ్యే వరకు ఎరువుల నిల్వలు, సరఫరా, పంపిణీపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# భారత్ విజయం లాంఛనమే!!

**భారత్ రెండో ఇన్నింగ్స్‌లో193కి ఆలౌట్**

**372.. శ్రీలంక ముందు భారీ లక్ష్య ఛేదన**

**గెలుపుకు ఆరు వికెట్ల ముంగిట భారత్**

**శ్రీలంక విజయానికి 288 పరుగులు**

**గెలుపుకు చివరి రోజు మిగిలిన ఆట**



శ్రీలంకతో తొలి టెస్ట్‌లో టీమిండియా విజయం ముంగిట నిలిచింది. కానీ వరణుడిపైనే భారత్ విజయవకాశాలు ఆధారపడి ఉన్నాయి. బుధవారం ఆఖరి రోజు ఆటలో వరణుడు రెండు సెషన్ల పాటు అంతరాయం కలిగించకపోతే భారత్ విజయం లాంఛనం కానుంది. 372 పరుగుల భారీ లక్ష్య ఛేదన కోసం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన శ్రీలంక నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 34 ఓవర్లలో 4 వికెట్లకు 84 పరుగులు చేసింది. క్రీజులో ధనంజయ డిసిల్వా(73 బంతుల్లో 3 ఫోర్లతో 31 నాటౌట్), సొనాల్ దినుషా(36 బంతుల్లో 4 ఫోర్లతో 25 నాటౌట్) ఉన్నారు. భారత బౌలర్లలో మానవ్ సుతార్ రెండు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ తలో వికెట్ తీసారు. అంతకుముందు భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 48.5 ఓవర్లలో 193 పరుగులకు ఆలౌటైంది. రిషభ్ పంత్(69 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 66) హాఫ్ సెంచరీతో సత్తా చాటగా.. దేవదత్ పడిక్కల్(75 బంతుల్లో 6 ఫోర్లతో 44) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. శ్రీలంక బౌలర్లలో అసితా ఫెర్నాండో(4/31) నాలుగు వికెట్లు తీయగా.. ప్రబాత్ జయసూర్య(3/43) మూడు వికెట్లు పడగొట్టాడు. కేశర నువాంత ఒక వికెట్ తీయగా.. లాహిరు కుమార్ 2 వికెట్లు పడగొట్టాడు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 178 పరుగల భారీ ఆధిక్యం సాధించడంతో శ్రీలంక ముందు 372 పరుగుల భారీ లక్ష్యం నమోదైంది. నాలుగో రోజు ఆటలో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. యశస్వి జైస్వాల్.. మూడో బంతికే డకౌట్ కాగా.. కేఎల్ రాహుల్(35), దేవదత్ పడిక్కల్(44) వేగంగా పరుగులు చేశారు. ఈ క్రమంలో రాహుల్‌ను ప్రభాత్ జయసూర్య ఔట్ చేయగా.. పడిక్కల్(44)ను కేశర నువంత పెవిలియన్ చేర్చాడు. దాంతో భారత్ 116/4 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్ ఆరంభంలోనే ధ్రువ్ జురెల్ ఔటైనా.. రవీంద్ర జడేజాతో(9) రిషభ్ పంత్ దూకుడుగా ఆడాడు. ఈ క్రమంలో 53 బంతుల్లో రిషభ్ పంత్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.

శతకం దిశగా సాగిన పంత్(66)ను లాహిరు కుమార ఔట్ చేశాడు. పంత్ వికెట్ తర్వాత భారత ఇన్నింగ్స్ పేకమేడలా కుప్పకూలింది. అయితే మూడో సెషన్ ఆటకు ముందు వర్షం అంతరాయం కలిగించింది. ఆఖరి సెషన్‌లో భారత్ నిప్పులు చెరగడంతో శ్రీలంక 47 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. కెప్టెన్ ధనంజయ డిసిల్వా(73 బంతుల్లో 3 ఫోర్లతో 31 నాటౌట్), సొనాల్ దినుషా(36 బంతుల్లో 4 ఫోర్లతో 25 నాటౌట్) మరో వికెట్ పడకుండా నాలుగో రోజు ఆటను ముగించారు.

# ధ్రువ్ జురెల్ స్టన్నింగ్ క్యాచ్‌పై దుమారం



భారత్, శ్రీలంక మధ్య జరుగుతున్న తొలి టెస్ట్‌లో అంపైర్ల నిర్ణయాలు తీవ్ర వివాదాస్పదమవుతున్నాయి. ఎల్బీడబ్ల్యూ, క్యాచ్‌ల విషయంలో అంపైర్లపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అంపైర్ల తీరు కారణంగానే తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక కీలక భాగస్వామ్యాన్ని నమోదు చేసిందని మూడో రోజు ఆట అనంతరం భారత స్పిన్నర్ మానవ్ సుతార్ అనడం తీవ్ర వివాదాస్పదమైంది. నాలుగో రోజు ఆటలో కేఎల్ రాహుల్ ఎల్బీడబ్ల్యూ విషయంలో అంపైర్ ఘోర తప్పిదం చేయడం.. డీఆర్ఎస్ ద్వారా అతను ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకోవడం కూడా చర్చనీయాంశమైంది. ఆఖరి సెషన్‌లో భారత ఫీల్డర్ ధ్రువ్ జురెల్ అందుకున్న లో-క్యాచ్‌పై కూడా దుమారం రేగుతోంది. శ్రీలంక ఓపెనర్ లాహిరు ఉడారా ఇచ్చిన లో- స్లిప్ క్యాచ్‌ను ధ్రువ్ జురెల్ అద్భుతంగా అందుకున్నాడు. అయితే క్యాచ్ అందుకునే క్రమంలో బంతి నేలకు తాకినట్లుగా రిప్లేలో కనిపించింది. కానీ ఫీల్డ్ అంపైర్ ఔటిచ్చాడు. ఈ నిర్ణయంపై శ్రీలంక కోచ్‌లు, ఆటగాళ్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శ్రీలంక రెండో ఇన్నింగ్స్ సందర్భంగా మానవ్ సుతార్ వేసిన 22వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ నాలుగో బంతిని లాహిరు ఉడారా డిఫెన్స్ చేయగా బంతి గల్లీ వైపు లో-క్యాచ్‌గా వచ్చింది. అక్కడే ఉన్న ధ్రువ్ జురెల్ బంతిని అద్భుతంగా అందుకున్నాడు. రిప్లేలను పరిశీలించిన అంపైర్ బంతి కింద చేతివేళ్లు ఉన్నాయని ఔటిచ్చాడు. అయితే ఈ నిర్ణయంపై లాహిరు ఉడారా అసంతృప్తి వ్యక్తం చేశాడు. అసహనంగా క్రీజును వీడాడు. ప్రస్తుతం ఈ క్యాచ్‌కు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.



# శ్రీలంక ఆటగాడి మెడకు తీవ్ర గాయం..

భారత్, శ్రీలంక మధ్య జరుగుతున్న తొలి టెస్ట్‌లో దురదృష్టకర ఘటన చోటు చేసుకుంది. మంగళవారం నాలుగో రోజు ఆటలో ఫీల్డింగ్ చేస్తూ శ్రీలంక ఫీల్డర్ దినేష్ చండీమల్ తీవ్రంగా గాయపడ్డాడు. బౌండరీ లైన్ వద్ద బంతిని ఆపే క్రమంలో అదుపుతప్పి కిందపడిపోయిన చండీమల్‌కు మెడతో పాటు కుడి భుజానికి బలమైన గాయమైంది. దాంతో అతన్ని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. నాలుగో రోజు ఆట తొలి సెషన్ ఆరంభంలోనే ఈ ఘటన చోటు చేసుకుంది. కేశర నువాంత వేసిన నాలుగో ఓవర్ ఆఖరి బంతిని కేఎల్ రాహుల్.. స్వీప్ షాట్‌తో డీప్ బ్యాక్‌వార్డ్ స్క్వేర్ లెగ్ దిశగా ఆడగా.. దినేష్ చండీమల్ పరుగెత్తుకుంటూ వచ్చి బంతిని ఆపే ప్రయత్నంలో కిందపడిపోయాడు. ఈ క్రమంలో అతని కుడి భుజం బలంగా నేలకు తాకడంతో మెడకు తీవ్ర గాయమైంది. ఫిజియోలు పరీక్షించి అతన్ని ఆసుపత్రికి తరలించారు. అయితే అతని స్కానింగ్ తీయించామని, అంతర్గత గాయాలు ఏమి లేవని శ్రీలంక క్రికెట్ బోర్డు ప్రకటించింది. కంకషన్ టెస్ట్‌లో చండిమాల్ విఫలమయ్యాడని, దాంతో అతను ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడని తెలిపింది. అతని స్థానంలో పసిందు సూర్య బండార ఆడుతాడని పేర్కొంది. కంకషన్ సబ్‌స్టిట్యూట్‌కు మ్యాచ్ రిఫరీ ఆమోదం తెలిపారని తమ ప్రకటనలో స్పష్టం చేసింది. దాంతో అనూహ్య పరిస్థితుల్లో సూర్య బండార అంతర్జాతీయ టెస్ట్‌ల్లోకి అరంగేట్రం చేశాడు. అయితే తన రాకను ఘనంగా చాటుకోలేకపోయాడు. 372 పరుగుల లక్ష్య ఛేదన కోసం శ్రీలంక రెండో ఇన్నింగ్స్ ప్రారంభించగా.. సూర్య బండార(0) గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. మానవ్ సుతార్ బౌలింగ్‌లో వికెట్ల ముందు దొరికిపోయాడు. మానవ్ సుతార్‌తో పాటు సిరాజ్, ప్రసిధ్ కృష్ణ సత్తా చాటడంతో శ్రీలంక 47 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. క్రీజులో కెప్టెన్ దనంజయ డిసిల్వా(24 బ్యాటింగ్), సోనాల్ దినుషా(8 బ్యాటింగ్) ఉన్నారు. భారత్ విజయానికి ఇంకా 6 వికెట్లు అవసరం కాగా.. శ్రీలంక 300 ప్లస్ రన్స్ చేయాల్సి ఉంది.

# గాయత్రీ , శ్రీకాంత్‌లకు అర్జున అవార్డు..

**మొత్తం 17 మందికి ఈ పురస్కారాలు**





కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మక నేషనల్ స్పోర్ట్స్ అవార్డ్స్ 2025 జాబితాను మంగళవారం అధికారికంగా ప్రకటించింది. తెలుగు తేజం, ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ కుమార్తె గాయత్రి, షూటర్ శ్రీకాంత్ లకు ప్రతిష్టాత్మక అర్జున అవార్డు దక్కింది. బ్యాడ్మింటన్ క్రీడాకారిణి అయిన గాయత్రీ, షూటర్ అయిన శ్రీకాంత్.. సాధించిన ఘనతలకు మెచ్చి, కేంద్రం ఈ పురస్కారం ప్రకటించింది. వీరితోతోపాటు మొత్తం 17 మంది అథ్లెట్లకు అర్జున అవార్డులు దక్కగా, ఒకరికి లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారం లభించింది. అయితే ఈ అవార్డుల ప్రకటనలో అందరినీ ఆశ్చర్యపరిచిన అంశం దేశ అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న అవార్డుకు ఒక్కరి పేరు కూడా ఎంపిక కాకపోవడమే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ (రిటైర్డ్) అరుణ్ కుమార్ మిశ్రా నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ ఇచ్చిన సిఫార్సుల ఆధారంగా ప్రభుత్వం ఈ అవార్డులను ఖరారు చేసింది. గత నాలుగేళ్ల కాలంలో అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లకు ఖేల్ రత్న పురస్కారాన్ని అందిస్తుంటారు. 2024 లో చెస్ వరల్డ్ ఛాంపియన్ గుకేశ్ దొమ్మరాజు, ఇండియన్ మెన్స్ హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్, ఒలింపిక్ మెడలిస్ట్ మను భాకర్ లకు ఖేల్ రత్న లభించింది. కానీ 2025 అవార్డుల సైకిల్‌లో ఏ ఒక్క క్రీడాకారుడి పేరును కమిటీ నామినేట్ చేయకపోవడంతో ఈ అత్యున్నత గౌరవ జాబితా ఖాళీగా మిగిలిపోయింది. గత నాలుగేళ్లలో నిలకడైన ప్రతిభ, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ ప్రదర్శించిన వారికి అర్జున అవార్డులను ప్రకటించారు. హైజంపర్ తేజస్విన్ శంకర్, స్ప్రింటర్లు మహమ్మద్ అజ్మల్, ప్రియాంక గోస్వామి, బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్స్ త్రీసా జాలీ, చెస్ గ్రాండ్‌మాస్టర్లు విదిత్ గుజరాతి, దివ్య దేశ్‌ముఖ్, హాకీ స్టార్లు లాల్‌రెమ్‌సియామి, రాజ్‌కుమార్ పాల్, షూటర్ అఖిల్ షెరాన్ ఈ ప్రతిష్టాత్మక అవార్డును దక్కించుకున్నారు. వీరితో పాటు పారా షూటర్ రుద్రాంశ్ ఖండేల్వాల్, పారా అథ్లెట్ ఏక్తా భ్యాన్, రోయింగ్ ప్లేయర్ అరవింద్ సింగ్, బాక్సర్ నరేందర్, కబడ్డీ ప్లేయర్లు సుర్జీత్, పూజ, డెఫ్ షూటర్ ధనుష్ శ్రీకాంత్.. అర్జున అవార్డు గ్రహీతల జాబితాలో నిలిచారు. 1962 ఆసియా క్రీడల్లో గోల్డ్ మెడల్ సాధించిన భారత ఫుట్‌బాల్ టీమ్ సభ్యుడు ఐ. అరుమై నాయగం కు లైఫ్‌టైమ్ కేటగిరీలో అర్జున అవార్డు దక్కింది. కోచ్ లకు ఇచ్చే ద్రోణాచార్య అవార్డుల రెగ్యులర్ కేటగిరీలో అథ్లెటిక్స్ కోచ్ పర్వీర్ సింగ్, బాక్సింగ్ కోచ్ ఛోటే లాల్ యాదవ్, షూటింగ్ కోచ్ నేహా నందకుమార్ చవాన్ ఎంపికయ్యారు. లైఫ్‌టైమ్ కేటగిరీలో బాక్సింగ్ కోచ్ ధర్మేంద్ర సింగ్ యాదవ్, రెజ్లింగ్ కోచ్ వీరేందర్ కుమార్ లకు ద్రోణాచార్య దక్కింది. క్రీడల ప్రోత్సాహానికి కృషి చేసిన కార్పొరేట్, ఎన్జీవో విభాగంలో అందించే రాష్ట్రీయ ఖేల్ ప్రోత్సాహన్ పురస్కారం పూణేకు చెందిన ఆర్మీ పారాలింపిక్ నోడ్ కు లభించింది. ఖేల్ రత్న అవార్డు లేకపోవడం మినహా మిగతా విభాగాల్లో పెద్ద సంఖ్యలోనే భారతీయ క్రీడాకారులకు గుర్తింపు లభించింది.

# లక్ష్యసేన్ శుభారంభం

**ప్రీ క్వార్టర్స్‌లో గాయత్రి, ట్రెసా జోడీ**

**బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ చాంపియన్‌షిప్స్**



**న్యూఢిల్లీ:** బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో 14వ సీడ్, భారత స్టార్ షట్లర్ లక్ష్యసేన్ తొలి రౌండ్లో గట్టెక్కాడు. మంగళవారం న్యూఢిల్లీలోని ఇంధిరాగాంధీ ఇండోర్‌స్టేడియంలో జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో ఆస్ట్రియా ఆటగాడు కొలిన్స్ వాలంటైన్ ఫిలిమాన్‌పై లక్ష్యసేన్ 16-21, 21-8, 21-4తో మూడు గేముల మ్యాచ్‌లో గెలుపొందాడు. తొలి గేమ్‌లో 16-21తో తడబడిన లక్ష్యసేన్ 15 నిమిషాల్లో కంగుతిన్నాడు. కానీ ఆ తర్వాత వరుస గేములను అలవోకగా 30 నిమిషాల్లోనే నెగ్గాడు. తొలి గేమ్, తర్వాతి రెండు గేమ్‌ల్లో భిన్నమైన ఆటతీరుతో లక్ష్యసేన్ ప్రపంచ చాంపియన్‌షిప్స్‌ను విజయంతో మొదలెట్టాడు. మహిళల సింగిల్స్‌లో ఉన్నతి హుడా సైతం తొలి రౌండ్లో అలవోక విజయం సాధించింది. మయన్మార్ షట్లర్ తుజార్‌పై 22-20, 21-16తో ఉన్నతి హుడా 40 నిమిషాల్లోనే రెండో రౌండ్‌కు చేరుకుంది. మహిళల డబుల్స్‌లో గాయత్రి, ట్రెసా జోడీ 21-15, 21-12తో 16వ సీడ్ అమెరికా జోడీ లారెన్, అలిసన్‌లను వరుస గేముల్లో మట్టికరిపించి ప్రీ క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించారు. కవిప్రియ, సిమ్రన్ సింఘి జంట 7-21, 14-21తో రెండో రౌండ్ల నిరాశపరచగా, మిక్స్‌డ్ డబుల్స్‌లో అసిత్ సూర్య, అమృత జోడీ 21-16, 29-30, 22-24తో పోరాడి ఓడింది. రోహన్ కపూర్, రుత్విక శివాని జంట సైతం 22-20, 10-21, 17-21తో మూడు గేముల మ్యాచ్‌లో పోరాడి ఓడింది.

# అక్టోబర్ 2న రానున్న సందీప్ కిషన్ సిగ్మా




కోలీవుడ్ స్టార్ హీరో, తమిళనాడు సీఎం విజయ్ తనయుడు జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవు తున్న మోస్ట్ అంటెసిపేటెడ్ యాక్షన్ హీస్ట్ డ్రామా 'సిగ్మా'. టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ వచ్చింది. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ తాజాగా అధికారిక విడుదల తేదీని ప్రకటించారు. గాంధీ జయంతి కానుకగా అక్టోబర్ 2వ తేదీన ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. ఈ ప్రకటనతో పాటు విడుదల చేసిన సరికొత్త పోస్టర్‌లో సందీప్ కిషన్ మునుపెన్నడూ లేని విధంగా అత్యంత ఇంటెన్స్ లుక్‌లో కనికట్టు చేస్తున్నారు. ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన టాలెంటెడ్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తుండగా, నూతన దర్శకుడి ప్రతిభకు తగ్గట్టుగా భారీ తారాగణం ఈ సినిమాలో భాగమైంది. ప్రముఖ కొరియోగ్రాఫర్, నటుడు రాజు సుందరం, వర్సటైల్ యాక్టర్ సంపత్ రాజ్, శివ్ పండిట్, అన్బు దాసన్, యోగ్ జాపీ, షీలా రాజ్‌కుమార్ మరియు కిరణ్ కొండ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సాంకేతిక నిపుణుల విషయానికి వస్తే, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. థమన్ ఈ సినిమాకు అదిరిపోయే సంగీతం అందిస్తుండగా, కృష్ణన్ వసంత్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు మరియు ప్రవీణ్ కేఎల్ ఎడిటింగ్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా విడుదల తేదీ ఖరారు కావడంతో, రాబోయే రోజుల్లో టీజర్, పాటలతో పాటు ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇకపోతే ఈ సినిమాలో అగ్ర కథానాయకుడు రామ్ చరణ్ అతిథి పాత్రలో కనిపించనున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ సినిమాలో 'మల్లెపూల పల్లకి బంగారు పల్లకి' అంటూ సాగే పాటలో రామ్ చరణ్ అయ్యప్ప మాలధారణలో కనిపిస్తారని.. కొన్ని పోస్టులు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వీటిపై రామ్‌చరణ్ టీమ్ తాజాగా స్పందించింది. అవి రూమర్స్ అంటూ ఖండించింది. అసత్యాలను ప్రచారం చేయొద్దని విజ్ఞప్తి చేసింది.

# ఇరుముడికి యూ/ఎ సర్టిఫికెట్

## రామ్‌చరణ్ గెస్ట్ రోల్ ప్రచారాలను ఖండించిన టీమ్




టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న తాజా సంచలన చిత్రం 'ఇరుముడి' థియేట్రికల్ విడుదలకు సర్వం సిద్ధం చేసుకుంది. దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మరియు ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమా 'యు/ఎ' సర్టిఫికేట్‌ను సొంతం చేసుకుంది. అలాగే సినిమా రన్‌టైమ్‌ను రెండు గంటల ఇరవై ఐదు నిమిషాల నిడివితో లాక్ చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రంలో రవితేజ పూర్తి భిన్నమైన, సరికొత్త పాత్రలో కనిపించనున్నారు. మధ్యతరగతి కుటుంబసభ్యుడిగా, కూతురు పాత్రలో నటించిన బేబీ నక్షత్రాతో ఆయన సాగే అనుబంధం ఈ సినిమాకు ప్రధాన భావోద్వేగ బలంగా నిలవనుంది. ముఖ్యంగా ఆల్కహాల్ వ్యసనంతో పోరాడే ఒక మధ్యతరగతి వ్యక్తి జీవితం, భవిష్యత్తులో అయ్యప్ప దీక్షను స్వీకరించి మాల ధరించిన తర్వాత ఎలాంటి ఆధ్యాత్మిక పరివర్తన చెందుతుందనే కోణంలో ఈ కథ సాగనుంది. గ్రామీణ వాతావరణం, సహజసిద్ధమైన లొకేషన్లు మరియు ఏజెన్సీ ప్రాంతాల నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని, ఇది ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని పంచుతుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ చిత్రంలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సాయి కుమార్, అజయ్ ఘోష్, స్వసిక తదితరులు కీలక పాత్రలలో కనిపించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఆగస్టు 21వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున గ్రాండ్ థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది.

----




# డిసి చిత్రంపై అల్లు అర్జున్ ప్రశంసలు

తమిళ చిత్ర పరిశ్రమలో సంచలనం సృష్టిస్తున్న 'డీసీ' చిత్రంపై టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రశంసలు కురిపించారు. ఇప్పటికే రూ.85 కోట్ల వసూళ్లను సాధించి, రూ.100 కోట్ల క్లబ్ దిశగా దూసుకెళ్తున్న ఈ సినిమాపై ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. 'ఈ సినిమా ఒక అద్భుతమైన తమిళ క్లాసిక్ అని, సినిమాను ప్రేమించే ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా చూడాల్సిన చిత్రమని ఆయన కొనియాడారు. ఈ చిత్రాన్ని అర్థం చేసుకోగలిగే వారికి ఇది ఒక కవితలా ఉంటుందని' బన్నీ అభివర్ణించారు. ఇక దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ మేకింగ్ స్టైల్‌కు తాను ఫిదా అయ్యానని తెలుపుతూ, చిత్ర బృందం మొత్తానికి ఆయన అభినందనలు తెలియజేశారు. ముఖ్యంగా ఈ సినిమాకు ప్రాణం పోసిన సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ పనితీరును అబ్సల్యూట్ మాస్టర్ బూస్టర్‌గా బన్నీ అభివర్ణించారు. సాంకేతికంగా కూడా ఈ చిత్రం అత్యున్నత ప్రమాణాలతో తెరకెక్కిందని ఆయన పేర్కొన్నారు. నటీనటుల విషయానికి వస్తే, వామికా గబ్బి నటన అద్భుతమని మెచ్చుకుంటూనే, ప్రధాన పాత్రలో హీరోగా నటించిన దర్శకుడు లోకేష్ కనగరాజ్ నటనను కూడా ప్రత్యేకంగా ప్రశంసించారు. తన మిత్రుడు లోకేష్ కనగరాజ్ తనకు ఎల్లప్పుడూ ఒక గొప్ప మద్దతుగా ఉంటారని అల్లు అర్జున్ సంతోషం వ్యక్తం చేశారు. విడుదలైన కొద్ది కాలంలోనే బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబడుతూ, సినీ వర్గాల్లో 'డీసీ' మూవీ హాట్ టాపిక్‌గా మారింది.

-------------

# సంక్రాంతి బరిలో మెగా 158 మూవీ




మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం మెగా158 నుంచి సినీ అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రాన్ని సంక్రాంతి 2027 కానుకగా థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. అనుకున్న ప్లాన్ ప్రకారం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే దాదాపు 40 రోజుల చిత్రీకరణ విజయవంతంగా పూర్తయింది. సినిమాకు సంబంధించి ఫస్ట్ హాఫ్ ఎడిటింగ్ దాదాపు పూర్తయి లాక్ అయినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన తాజా షెడ్యూల్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా, భారీ బ్జడెట్‌తో ఈ విజువల్ స్పెక్టాకిల్‌ను నిర్మిస్తోంది. మెగాస్టార్ పుట్టినరోజైన ఆగస్ట్ 22న సినిమా నుంచి అదిరిపోయే అఫీషియల్ అప్‌డేట్ విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. బాబీ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా మీద భారీ అంచనాలు ఉన్నాయి. మన శంకర వరప్రసాద్ గారు లాంటి బ్లాక్ బస్టర్, వాల్తేరు వీరయ్య లాంటి కాంబో కావడంతో ఈ సినిమా మీద కూడా ముందు నుంచి అందరి ఫోకస్ ఉంది. ఇప్పటికే సంక్రాంతికి అనిల్ రావిపూడి వెంకటేష్ కళ్యాణ్ రామ్ సినిమా. రవితేజ శ్రీవిష్ణు ఎంటర్‌టైనర్, శర్వానంద్- శ్రీనువైట్ల కాంబో చిత్రం, ప్రశాంత్ వర్మ 'మహాకాళి', సాయి దుర్గా తేజ్ సంబరాల ఏటిగట్టు సినిమాలు ఉండగా ఇప్పుడు మెగాస్టార్ సినిమా కూడా అదే సీజన్ మీద కన్నేయడంతో ఏం జరగనుంది అనేది చూడాలి.

# అనుపమ వ్యాఖ్యల ఎఫెక్ట్..

## తొలిసారి మౌనం వీడిన ధ్రువ్ విక్రమ్!



గత కొన్ని వారాలుగా తన వ్యక్తిగత జీవితంపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై యువ నటుడు ధ్రువ్ విక్రమ్ తొలిసారి బహిరంగంగా స్పందించాడు. తన సహనటి అనుపమ పరమేశ్వరన్ గతంలో ఓ రెండేళ్ల సంబంధంలో తాను ఎదుర్కొన్న నియంతృత్వం, నార్సిసిజం గురించి మాట్లాడిన తర్వాత, ఆ వ్యాఖ్యలు ధ్రువ్‌ను ఉద్దేశించేనని పెద్ద ఎత్తున ఊహాగానాలు చెలరేగాయి. ఈ నేపథ్యంలోనే ధ్రువ్ మౌనం వీడాడు.'ఇండియా టుడే తమిళ్' నిర్వహించిన ఒక రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న ధ్రువ్‌ను.. తన వ్యక్తిగత జీవితంపై వస్తున్న ఈ ప్రచారాన్ని ఎలా ఎదుర్కొంటున్నారని ప్రశ్నించగా.. "నిజం చెప్పాలంటే, ఈ ప్రచారం నన్ను ప్రభావితం చేయలేదని నేను చెప్పలేను. కచ్చితంగా దాని ప్రభావం నాపై పడింది. కానీ, ఇలాంటి సమయంలో వాస్తవానికి కట్టుబడి ఉండటం చాలా ముఖ్యం. మనం ఎవరో, మన విలువేంటో తెలుసుకోవాలి. మనం ప్రేమించే వారిని, మనకు ముఖ్యమైన ప్రతి ఒక్కరినీ కాపాడుకోవాలి" అని ఆయన అన్నారు. బయటివారి అభిప్రాయాల ప్రభావం తనపై ఎక్కువగా ఉండదని చెబుతూ, "మీరు నిజానికి కట్టుబడి ఉన్నప్పుడు, మిమ్మల్ని ఏది నిలబెడుతుందో మీకు తెలిసినప్పుడు, బయటివారి విమర్శలు ఓ స్థాయిని దాటి వెళ్లలేవు. మనకు తెలియకుండానే మనం ఒంటరి సైన్యంలా మారతాం. మనకంటూ ఓ ప్రపంచాన్ని సృష్టించుకుని, మన అంతర్గత బలాన్ని కాపాడుకుంటాం" అని ధ్రువ్ వివరించాడు.ప్రముఖుల జీవితాల్లో ఇలాంటి పరిశీలన సర్వసాధారణమే అయినా, తన ప్రియమైన వారిని కాపాడుకోవడం, వ్యక్తిగత హద్దులు గీసుకోవడం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నాడు. అయితే, ఈ సంభాషణలో ఆయన ఎక్కడా అనుపమ వ్యాఖ్యలను నేరుగా ప్రస్తావించలేదు. వారిద్దరి మధ్య ఏదైనా సంబంధం ఉందన్న ఊహాగానాలపై కూడా స్పందించకుండా సంయమనం పాటించాడు. ప్రస్తుతం ధ్రువ్ విక్రమ్, అనుపమ పరమేశ్వరన్ కలిసి 'బైసన్ కాలమాడన్' అనే చిత్రంలో నటిస్తున్నారు

# నిధి అగర్వాల్ కొత్త సినిమా..

## మైథలాజికల్ థ్రిల్లర్!



హీరోయిన్ నిధి అగర్వాల్ కొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసారి ఆమె ఓ విభిన్న కథతో అలరించనున్నట్లు తెలుస్తోంది. నిధి తదుపరి చిత్రం మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కనుందని సినీ వర్గాల సమాచారం. హీరోయిన్ ప్రధానంగా సాగే ఈ కథలో ఆమె ఇప్పటివరకు చేయని పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది.వరాహ ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమా ఆ సంస్థకు తొలి ప్రొడక్షన్. సునీత్ పడోల్కర్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 'తంత్ర' ఫేమ్ శ్రీనివాస్ గోపిశెట్టి దర్శకత్వం వహిస్తున్నాడు. నిధి పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాను పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభించారు. అదే రోజు చిత్రీకరణ కూడా మొదలైంది.సినిమా ప్రారంభోత్సవంలో పి. అశోక్, పి. రేణుక తొలి షాట్‌కు కెమెరా స్విచాన్ చేశారు. నిధి అగర్వాల్ చిత్రబృందంతో కలిసి కార్యక్రమంలో పాల్గొంది. ప్రభాస్ నటించిన 'ది రాజా సాబ్', పవన్ కల్యాణ్ నటించిన 'హరి హర వీర మల్లు' చిత్రాల్లో నిధి నటనకు మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు మరో ఆసక్తికరమైన కథతో ఆమె ప్రేక్షకుల ముందుకు వస్తోంది.సినిమా ప్రారంభం సందర్భంగా మేకర్స్ నిధి ఫస్ట్‌లుక్‌ను కూడా విడుదల చేశారు. అందులో ఆమె ఒక చేతిలో దీపం పట్టుకుని.. మరో చేతితో దానికి రక్షణగా నిలిచినట్లు కనిపిస్తోంది. వెనుక భాగంలో అనేక చేతులతో ఉన్న దేవత ఆకారం కనిపిస్తోంది. ఈ పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. దర్శకుడు శ్రీనివాస్ గోపిశెట్టి హీరోయిన్ చుట్టూ తిరిగేలా బలమైన కథను సిద్ధం చేసినట్లు సమాచారం. త్వరలోనే సినిమా టైటిల్‌ను ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com